# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు | చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :12 ఆదివారం 09 మార్చి2025

DIGITAL EDITION





## ఎకరం కూడా ఎండొద్దు

ప్రజా గొంతుక డెస్క్ యాసంగి సీజన్‌లో ఎకరం పంట కూడా ఎండటానికి వీలు లేదని, ఇరిగేషన్, వ్యవసాయాధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.నల్లగొండ జిల్లా కేంద్రంలో శనివారం ఉమ్మడి నల్లగొండ జిల్లా వేసవి కార్యాచరణ ప్రణాళికపై సమీక్షా సమావేశం జరిగింది. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. ఇరిగేషన్ ఇంజనీర్లు నిత్యం ప్రాజెక్టులపై పర్యవేక్షణ చేయాలని, క్షేత్రస్థాయిలో కాల్వలపై పర్యటించాలన్నారు. అందుబాటులో ఉన్న సాగునీరు రైతులకు అందించడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

## మహిళలకు బీజేపీ ప్రభుత్వం శుభవార్త

ప్రజా గొంతుక డెస్క్ మహిళలకు బీజేపీ ప్రభుత్వం శుభవార్త అర్హులైన మహిళలకు ప్రతి నెలా రూ.2,500 ఆర్థిక సహాయం అందించే మహిళా సమృద్ధి యోజన పథకాన్ని త్వరలో అమలు చేయనున్నట్లు ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా ప్రకటించారు.ఎన్నికల సమయంలో ఈ పథకాన్ని అమలు చేస్తామని బీజేపీ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ హామీని నిజం చేయడానికి మంత్రివర్గం పూర్తి స్థాయిలో ఆమోదం తెలిపిందని సీఎం వెల్లడించారు. ఢిల్లీలో పేద మహిళలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు మహిళా సమృద్ధి యోజన పథకాన్ని అమలు చేయనున్నారు. దీనికి సంబంధించిన కీలక ప్రతిపాదనలకు కేబినెట్ ఇప్పటికే ఆమోదం తెలిపిందని రేఖా గుప్తా తెలిపారు. ఈ పథకం కోసం ప్రత్యేకంగా కమిటీ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.



## ఢిల్లీ వేదికగా చర్చ చేద్దాం..

ప్రజా గొంతుక డెస్క్ మీటింగ్ కి బీజేపీ ఒక్కటే కాదు ఏ పార్టీ హాజరు కాలేదని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. రాష్ట్ర ప్రజల హక్కుల కోసం, వాట కోసం కొట్లాడేది బీజేపీ తప్ప ఎవరు లేరన్నారు.మమ అనిపించుకునేందుకే సమావేశం నిరహించారని చెప్పారు.. ఢిల్లీ వేదికగా చర్చ చేద్దాం.. 28 అంశాల్లో ఏవేవి పెండింగ్ లో ఉన్నాయో చర్చ చేద్దాం.. ఢిల్లీలో పెట్టండి మీటింగ్ అని సవాల్ విసిరారు. అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని.. రండి ఢిల్లీకి చర్చ చేద్దాం, రేపు పార్లమెంట్ సమావేశాలు ఉన్నాయి చర్చా చేద్దామన్నారు. ఇచ్చిన హామీలపై అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలని చెప్పారు. కేంద్రం ఏం ఇచ్చిందని చెప్పడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారం వల్లే ఎమ్మెల్సీ ఓడిందని విమర్శించారు..



## ఆనాడు ఎన్టీఆర్ అన్న ఇప్పుడు రేవంత్ అన్న

ప్రజా గొంతుక డెస్క్ ఆనాడుఇందిరా గాంధీని అమ్మ అన్నారు, ఎన్టీఆర్‌ను అన్నా అన్నారు, నన్ను రేవంత్ అన్న అంటున్నారు అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తాజాగా పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడారు.నేను మీ కుటుంబ సభ్యుడిని ఈ రేవంత్ అన్న మీకు తోడుగా ఉండి.. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీ చేద్దాం అన్నారు.ఆడబిడ్డల ఆశీర్వాదంతో తెలంగాణలో చంద్రగ్రహణం తొలగిపోయిందన్నారు. ఏ మార్పు కావాలని ఆడబిడ్డలు ఆశీర్వదించారో.. ఆ మార్పు ఇప్పుడు పరేడ్ గ్రౌండ్ లో కనిపిస్తోందని తెలిపారు. ఆడ బిడ్డలు తలచుకుంటే వన్ ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ సాధన పెద్ద కష్టం కాదన్నారు. 65లక్షల మంది స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్నారు. పాఠశాలల నిర్వహణ, బడి పిల్లలకు కోటి 30లక్షల జతల యూనిఫామ్ కుట్టించే పని మహిళలకే అప్పగించామని తెలిపారు. జిల్లా కేంద్రాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలు కేటాయించామని తెలిపారు.







## నిమ్స్‌లో సంచలనం..

ప్రజా గొంతుక డెస్క్ తీవ్రమైన గుండె జబ్బుతో బాధపడుతున్న 19 ఏండ్ల యువకుడికి, నిమ్స్ డాక్టర్లు పునర్జన్మను ప్రసాదించారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్ డెత్ అయిన మరో యువకుడి గుండెను ఈ 19 ఏండ్ల హైదరాబాద్ యువకుడికి విజయవంతంగా ట్రాన్స్‌ప్లాంట్ చేశారు. కార్డియో థొరాసిక్ సర్జరీ విభాగం హెచ్‌వోడీ, డాక్టర్ అమరేశ్ బాబు నేతృత్వంలోని డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ టెక్నీషియన్ల బృందం శుక్రవారం శస్త్ర చికిత్సను పూర్తి చేసింది. హైదరాబాద్‌లోని రసూల్‌పురాకు చెందిన పూజారి అనిల్‌కుమార్ కొంత కాలంగా గుండె జబ్బుతో బాధపడుతున్నాడు. నిమ్స్ హాస్పిటల్‌లో హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్ కోసం జీవన్‌దాన్‌లో రిజిస్టర్ చేసుకున్నాడు.రోడ్డు ప్రమాదంలో గాయపడిన 24 ఏండ్ల యువకుడు, హైదరాబాద్‌లోని ఓ కార్పొరేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం బ్రెయిన్ డెడ్ అయ్యాడు. అతని కుటుంబ సభ్యులు అవయవదానానికి ముందుకు వచ్చారు. ఆ యువకుని బ్లడ్ గ్రూపునకు, అనిల్‌కుమార్ బ్లడ్ గ్రూప్ మ్యాచ్ అయింది. దీంతో హార్ట్‌ను నిమ్స్‌కు తరలించి, డాక్టర్ అమరేశ్ బాబు నేతృత్వంలోని టీమ్ అనిల్‌కుమార్‌కు అమర్చింది. ఆరోగ్యశ్రీ కింద అనిల్‌కుమార్‌కు ఉచితంగా అవయవమార్పిడి చికిత్స చేశామని, ప్రస్తుతం అతను కోలుకుంటున్నాడని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకి నిమ్స్ డైరెక్టర్, డాక్టర్ బీరప్ప వివరించారు

## మహిళా రిజర్వేషన్ చట్టం అమలు ఎప్పుడు....

ప్రజా గొంతుక డెస్క్ మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయకపోవడంతో మహిళలు రాజకీయంగా నష్టపోతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని జనగణనతో ముడిపెట్టి కేంద్రం ఇప్పటికీ అమలు చేయడం లేదని విమర్శించారు.మహిళా రిజర్వేషన్లు అమలుకానందు వల్ల మహారాష్ట్ర, ఢిల్లీ, హర్యాన వంటి ఎన్నికలు జరిగిన రాష్ట్రాల్లో మహిళలు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. జనగణనకు బడ్జెట్‌లో నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జనగణన త్వరగా పూర్తిచేస్తే.. రాబోయే బీహార్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో మరింత మంది మహిళలు ఎమ్మెల్యేలుగా అవుతారన్నారు.ప్రతీ మహిళకు రూ.2500 ఇస్తామన్న హామీని అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతామని చెప్పారు. మహిళా సంఘాల ద్వారా కిరాయికి తీసుకుంటున్న బస్సులకు ఆర్టీసీ సకాలంలో కిరాయి చెల్లిస్తుందో లేదో స్పష్టత ఇవ్వాలన్నారు.



## మహిళా శక్తి బస్సులను ప్రారంభించిన రేవంత్ రెడ్డి

ప్రజా గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా శక్తి ఆర్టీసీ బస్సులను ప్రారంభించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.హైదరాబాద్‌లోని పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద ఆర్టీసీ బస్సులను ప్రారంభించారు. ఆర్టీసీలో మహిళా సంఘాల అద్దె బస్సులకు ఇక నడపనున్నారు.అలాగే, తెలంగాణలో స్వయం సహాయక బృందాలు నిర్వహించనున్న 64 వేల మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లకు కూడా రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. తెలంగాణలోని అంగన్‌వాడీల్లో 14,000 టీచర్లు, హెల్పర్ల నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేశారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ప్రభుత్వం భారీ బహిరంగ సభ నిర్వహించింది. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఇందిరా మహిళా శక్తి పాలసీని విడుదల చేసింది.



# మహిళా దినోత్సవ సందర్భంగా... చీరలు, నగదు,సహాయం,అందజేసిన మహమ్మద్ షాబుద్దీన్ ఖాన్

రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహమ్మద్ షాబుద్దీన్ ఖాన్ ఆధ్వర్యంలో- పెద్దపులి నాగారం గ్రామంలో పారిశుద్ధ కార్మికుల సేవలను గుర్తించి చీరలు,నగదు, శాలువాలతో సన్మానం చేసిన షాబుద్దీన్ ఖాన్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామపంచాయతీ ఆఫీస్ లో.... బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకులు మహ్మద్ షాబుద్దీన్ ఖాన్ ఆధ్వర్యంలో.... పారిశుద్ధ కార్మికులకు.. చీరలు, నగదు, శాలువాలతో సన్మానం చేయడం జరిగింది.రంగారెడ్డిజిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహమ్మద్. షాబుద్దీన్ ఖాన్.... మాట్లాడుతూ... పెద్దపులి నాగారం గ్రామంలో... పారిశుద్ధ కార్మికుల సేవలను చూసి ప్రతి ఒక్కరు స్పందించవలసిన అవసరం ఉంది అని తెలియజేశారు. నూతన సంవత్సరం మొదలుకొని. డిసెంబర్ నెల వరకు ఎలాంటి పండుగలు వచ్చినా పారిశుద్ధ్య కార్మికులు ముందుండి గ్రామంలో ఉన్న చెత్తాచెదారాన్ని దూరం చేస్తున్న అటువంటి కార్మికులను గుర్తించవలసిందిగా కోరారు... మహిళా దినోత్సవ సందర్భంగా... షాబుద్దీన్ ఖాన్ మాట్లాడుతూ....మహిళలు కుటుంబాల్లోనే కాదు, సమాజ నిర్మాణంలోనూ కీలకమైన శక్తి. “స్త్రీ లేకుండా సృష్టి లేదు”. మహిళల హక్కులు, సాధించిన విజయాలు, ఎదుర్కొన్న సవాళ్లు, భవిష్యత్తు దిశగా తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించే రోజు నేడు.ఈ దినోత్సవానికి మూలాలు 1900వ దశకంలోనే కనిపిస్తాయి. 1908లో అమెరికాలోని న్యూయార్క్ నగరంలో 15,000 మంది మహిళలు తమకు సమాన వేతనం, పనిఒడిగే గంటల తగ్గింపు, ఓటు హక్కు కోసం పోరాడారు. 1910లో కోపెన్‌హేగెన్‌లో జరిగిన సోషలిస్ట్ ఇంటర్నేషనల్ సమావేశంలో మహిళా దినోత్సవాన్ని ప్రతిపాదించగా, 1911లో మొదటిసారి జర్మనీ, ఆస్ట్రియా, డెన్మార్క్, స్విట్జర్లాండ్‌లలో దీనిని జరిపారు. 1975లో ఐక్యరాజ్యసమితి అధికారికంగా మహిళా దినోత్సవాన్ని గుర్తించింది.“స్త్రీ లేకుండా సృష్టి లేదు...” ఈ మాట కేవలం ఒక నినాదం మాత్రమే కాదు, అది సమాజ అస్తిత్వానికి అక్షరసత్యం. పురాణకాలం నుంచి ఇప్పటి వరకు స్త్రీ శక్తి తన విలక్షణతను నిరూపించుకుంటూ దేశ నిర్మాణంలో కీలకమైన పాత్ర పోషిస్తోంది. ఒకప్పుడు సామాజిక బంధనాలు, కట్టుబాట్లతో సమానత్వం కోసం పోరాడిన మహిళలు, ఇప్పుడు దేశాన్ని ఏలే స్థాయికి ఎదిగారు.మహిళల ప్రగతికి నిదర్శనాలురాజకీయ రంగంలో శక్తివంతమైన మహిళలు నాడు ఝాన్సీ లక్ష్మీబాయి, సరోజినీ నాయుడు వంటి వీర మహిళలు స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించగా, నేడు మహిళలు ప్రధాన మంత్రి, రాష్ట్రపతి, ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారు. ఇందిరా గాంధీ (భారత తొలి మహిళా ప్రధాని), ద్రౌపది ముర్ము (భారత తొలి ఆదివాసీ మహిళా రాష్ట్రపతి), మమతా బెనర్జీ, జయలలిత, మయావతి లాంటి నేతలు పాలనలో నిపుణతను చాటారు.వ్యాపార %ు% పారిశ్రామిక రంగంలో మహిళా మేటి నేతలుఒకప్పుడు వ్యాపార రంగం పురుషుల ఆధిక్యంతో నడిచేది. కానీ ఇప్పుడు కిరణ్ మజుందార్ షా (బయాకన్ ), ఫాల్గునీ నాయర్ (నైకా ), ఇందిరా నూయి (పెప్సీక మాజీ సీఈఓ ), ఎస్. సౌమిత్రి (స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా మాజీ చైర్‌పర్సన్) లాంటి మహిళలు ప్రపంచ వ్యాపార రంగంలో తమ సత్తా చాటారు.అంతరిక్ష %ు% విజ్ఞాన శాస్త్రంలో మహిళల ఆధిపత్యంభారతీయ మహిళలు నేడు రాకెట్ సైన్స్ కూడా శాసిస్తున్నారు. కల్పన చావ్లా, సునీతా విలియమ్స్ అంతరిక్షంలో భారతీయ మహిళల ప్రతిభను ప్రదర్శించగా, ఐటియు కరిధాల్, నందిని హరినథ్ లాంటి శాస్త్రవేత్తలు ఐఎస్ఆర్ఓ విజయాల్లో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు.రక్షణ రంగంలో మహిళల సంచలనాలునేడు భారత సేనల్లో మహిళలు కమాండింగ్ అధికారులుగా పని చేస్తున్నారు. అభిలాషా బార్‌డ్వాజ్, అవని చతుర్వేది, భవానీ దేవి లాంటి మహిళలు వైమానిక, సైనిక, క్రీడా రంగాల్లో భారత గౌరవాన్ని పెంచారు.క్రీడా ప్రపంచంలో భారత మహిళల ప్రభావంభారత మహిళలు ఫుట్‌బాల్, క్రికెట్, బాక్సింగ్, బ్యాడ్మింటన్ లాంటి క్రీడల్లో జాతీయ గర్వంగా నిలుస్తున్నారు. పి.వి.సింధు, కోమ్, మిథాలీ రాజ్, సానియా మీర్జా, హర్మన్‌ప్రీత్ కౌర్ లాంటి క్రీడాకారిణులు అంతర్జాతీయ వేదికలపై భారత మేటి ప్రతిభను చాటుతున్నారు.భవిష్యత్తు లక్ష్యం %-% పూర్తి లింగ సమానత్వంమహిళలు ఎన్నో రంగాల్లో తమ సత్తా చాటుతున్నా, ఇంకా సమాజంలో లింగ వివక్ష, చట్టపరమైన అవరోధాలు, కుటుంబ ఒత్తిళ్లు వంటి సమస్యలు కొనసాగుతూనే ఉన్నాయి. అందుకే మహిళల అభివృద్ధికి మరింత దోహదపడాలి. విద్య, ఆర్థిక స్వావలంబన, లింగ సమానత్వ విధానాలు మరింత బలపడాలి.నేడు మహిళలు అన్ని రంగాల్లో దేశాన్ని ఏలే స్థాయికి ఎదిగారు. కానీ ఇది ప్రారంభం మాత్రమే! “స్త్రీల అభివృద్ధి అంటే దేశ అభివృద్ధి” అనే అర్థంతో మహిళా శక్తికి మరింత ఆదరణనివ్వాలి.ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా %-“ఒక్క రోజు కాదు, ప్రతి రోజూ మహిళా శక్తిని గౌరవించాలి!”








# ప్రభుత్వ భూములను కాపాడండి.కొండ కౌశిక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



రెవిన్యూ అధికారులు ఏర్పాటు చేసిన ప్రభుత్వ హెచ్చరిక బోర్డును గుర్తు తెలియని వ్యక్తులు తొలగించిన్నపటికి రెవిన్యూ అధికారులు ఇప్పటివరకు ఎందుకు వారిపై చర్యలు తీసుకోలేదు? రెవిన్యూ అధికారులు మరలా అక్కడ ఉన్న ప్రభుత్వ భూమిలో తక్షణమే హెచ్చరిక బోర్డ్ ను ఎందుకు ఏర్పాటు చేయలేదు.? రెవెన్యూ అధికారులు నిర్లక్ష్య వైఖరి మానుకోవాలి.సర్వే నెంబర్ 117 లోని ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిలో మరో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసి ప్రజాసంపదలను కాపాడాలి. లేనియెడల ఉద్యమాలు తప్పవు.మండల తహశీల్దార్ కూ వినతి పత్రం అందజేత. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును ఇటీవల కాలంలో కొందరు దుర్మార్గులు గొంగతనంగా తొలగించినారని అట్టి బోర్డును తక్షణమే ఏర్పాటు చేయాలని స్థానిక తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు కొండ కౌశిక్ మాట్లాడుతూ గతంలో రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన ప్రభుత్వ హెచ్చరిక బోర్డును కొందరు దుర్మార్గులు దొంగతనంగా ప్రభుత్వానికి పూర్తి వ్యతిరేకంగా తొలగించినారని అట్టి విషయాన్ని ఇప్పటికే 2 సార్లు స్థానిక తహశీల్దార్ దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు.హెచ్చరికబోర్డును ప్రభుత్వ అధికారులు తక్షణమే ఏర్పాటు చేసి ప్రభుత్వ సంపదను అక్రమార్కుల పట్ల లూటీ కాకుండా కాపాడుకోవాలని అన్నారు. హెచ్చరిక బోర్డును తొలగించిన సదర వ్యక్తులపై తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని ఎడల బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ స్థలాలను కాపాడుకునే దానికోసం ఉద్యమానికి పునుకుంటాం అని హెచ్చరించారు.గతంలో సదరు వ్యక్తులు సాయిబాబా గుడి సమీపంలో గల సర్వే నంబర్ 117 గల ప్రభుత్వ భూమిని ఆక్రమించి, అక్కడ అక్రమ కట్టడాలు కట్టడం జరిగిందని అది ప్రభుత్వానికి పూర్తి వ్యతిరేకమని అట్టి భూమిపై సర్వే జరిపి ప్రభుత్వ భూమిగా గుర్తించి స్థానిక ఎమ్మార్వో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అలాంటి హెచ్చరిక బోర్డును దొంగతనంగా సదరు వ్యక్తులు తొలగించిన్నపటికి రెవిన్యూ ఆధికార్లు ఎందుకు నిమ్మకునిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు అని ఆయన మండిపడ్డారు. ఒకపక్క తెలంగాణ రాష్ట్రప్రభుత్వ%శీ% ప్రభుత్వ స్థలాలను ఎవరైనా ఆక్రమిస్తే చట్టపర చర్యలు తక్షణమే తీసుకోవాలని మొరపెట్టుకుంటుంటే ఆ ప్రభుత్వంలో పనిచేసే మీకు ఆ నిబంధనలు పట్టవా అని ప్రశించారు. తక్షణమే ప్రభుత్వ బోర్డును ఏర్పాటు చెయ్యాలని, మీరు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును తొలగించిన సదర వ్యక్తులపై తక్షణమే చట్టపర చర్యలు చేపట్టాలని, తద్వారా ప్రజా సంపాదన కాపాడాలని వారు కోరారు. లేనియెడల ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, నరసింహారావు,సృజన్, రమేష్,ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.



# క్రచ్ ఏర్పాటు చేసి మహిళలకు కానుక ఇవ్వాలి- సి ఐ టి యు

ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్

శనివారం మందమారి బ్రాంచ్ సిఐటియు అధ్యక్షులు ఎస్ వెంకట స్వామి కార్యదర్శి అల్లి రాజేందర్ మాట్లాడుతూ సింగరేణిలో వివిధ గనులు, విభాగాల్లో పనిచేస్తున్న మహిళల కోసం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా క్రచ్ ఏర్పాటుపై ఆదేశాలు ఇచ్చి బహుమతిగా ఇవ్వాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ గా విజ్ఞప్తి చేస్తున్నాము. గత మూడు సంవత్సరాలుగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో భూపాలపల్లిలో మొదలుపెట్టి అన్ని ఏరియాలలో జీయం లకు వినతి పత్రాలు మరియు డైరెక్టర్లకు వినతి పత్రాలు ఇచ్చిన ఇప్పటివరకు ఎక్కడ ఆచరణలోకి తీసుకు రాలేదని, మరోవైపు గెలిచిన సంఘాలు స్ట్రక్చర్ సమావేశంలో మాట్లాడమని దాటవేస్తున్నారే తప్ప ఆచరణలోకి తీసుకురావడం లేదని మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకోవాలి స్ట్రక్చర్ సమావేశంలో యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి క్రచ్ ఏర్పాటుపై ప్రకటన తీసుకురావాలని గుర్తింపు సంఘానికి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియుగా డిమాండ్ చేస్తున్నాము. అని పేర్కొన్నారు

# కొండారెడ్డిపల్లి ప్రజలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

గ్రామపంచాయతీ ఆవరణలో మహిళా సభ ఏర్పాటు

ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):

రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో.... మహిళా దినోత్సవ సందర్భంగా గ్రామపంచాయతీలో మహిళా సభ ఏర్పాటు చేసి మహిళల ఉన్నత అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మరియు జీవన పరిమాణాలు మెరుగు కావుటకు తీసుకోవాల్సిన చర్యలు చర్చించడం జరిగింది ఇందులో గ్రామలో ఉన్న మహిళలు అధిక సంఖ్యలో.. పాల్గొన్నారు ఈ యొక్క కార్యక్రమంలో...పంచాయతీ కార్యదర్శి బి.స్వరూప్ కుమార్, కారోబార్ రాజేశ్వర్, ( రాజు )ఫీల్డ్ అసిస్టెంట్ కుమ్మరి.శేఖర్, మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది




# మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మహిళా మణులందరికీ శుభాకాంక్షలు తెలిపారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. మహిళా సాధికారత సాధనకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని,మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామీణ, పట్టణ మహిళలను, యువతులను, వృద్ధ మహిళలను ఒకే గొడుగు కిందకు చేర్చి, ఆర్థిక స్వాంతంత్ర్య, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ ద్వారా వారిని శక్తివంతం చేయాలనే సంకల్పంతో కోటి మంది మహిళలను సంఘటితం చేసి, వారందరిని కోటీశ్వరులను చేయాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ మహిళా శక్తి మిషన్ - 2025 కు ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టనున్నదని, ఇందిరా మహిళా శక్తి బస్సు పథకంలో భాగంగా.మండల మహిళా సమైక్య సంఘాల ద్వారా 600 బస్సులను కొనిపించి, వాటిని అద్దె ప్రాతిపదికన ఆర్టీసీలో నడిపిస్తూ.మహిళా సంఘాలకు అద్దె చెల్లిస్తూ. బస్సుల కొనుగోలుకు ప్రభుత్వమే రుణాలు సమకూర్చనుందన్నారు.ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం,రూ. 500కే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, రూ.10 లక్షల ప్రమాద బీమా వంటి ఎన్నో వినూత్న కార్యక్రమాలతో మహిళా సంక్షేమంలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదన్నారు రాష్ట్ర మహిళా మణు లతోపాటు మునుగోడు నియోజకవర్గ ఆడపడుచులందరికి ప్రత్యేకంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



# సేవాలాల్ సేన చంద్రుగొండ మండల అధ్యక్షుడిగా అజ్మీర రమేష్ నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండల కేంద్రంలో సేవాలాల్ సేన సమావేశం జిల్లా అధికార ప్రతినిధి బానోత్ నాగరాజు నాయక్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి, ముఖ్యఅతిథిగా సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ పాల్గొన్నారు.వారు ఈ సమావేశానికి ఉద్దేశించి మాట్లాడుతూ చంద్రుగొండ మండల కేంద్రంలో మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని మండల అధ్యక్షులుగా అజ్మీర రమేష్ నాయక్ ను నియమించడం జరిగింది అనంతరం వారికి నియామక పత్రాలను ఇవ్వడం జరిగింది త్వరలోనే పూర్తిస్థాయి మండల కమిటీని ప్రకటిస్తామని అన్నారు 10% గిరిజన రిజర్వేషన్ పెంపు జీవో నెంబర్ 33 కు చట్టబద్ధత కల్పించాలని అన్ని రంగాలలో అమలు చేయాలని అలాగే ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించి కొనసాగించాలని నూతనంగా ఏర్పడ్డ తండా గ్రామపంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించి తండా అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే అమలు చేయాలని కోరుతూ గిరిజన లంబాడీలకు అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సమస్యలపై కొట్లాడే సంఘం సేవాలాల్ సేన అని అన్నారు.గిరిజన సమస్యల పరిష్కార సాధనకై సేవాలాల్ సేన ఎల్లప్పుడు వెంట ఉంటదని అన్నారు మండల అధ్యక్షులు అజ్మీర రమేష్ నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్ జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ను ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.

గద్వాల్ జిల్లా ప్రతినిధి మార్చి 8( ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు ఆధ్వర్యంలో, మహిళా పాఠకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.చైర్మన్ మాట్లాడుతూ... మహిళలు అనేవారు సమాజంలో చైతన్యవంతురాలని అనే కమంది మహిళలు స్వాతంత్ర ఉద్యమంలో కూడా మహిళా కీలక పాత్ర పోషించిన వారు కూడా ఉన్నారని గుర్తు చేశారు. ప్రతి ఒక్క మహిళ కూడా పురుషులతో సమానంగా ప్రతి రంగంలో కూడా ముందుండాలని సమాజం పట్ల సేవ చేసే గుణం ఉండాలని అన్నారు.అదేవిధంగా లైబ్రరీని ఉపయోగించుకొని మరింత ఉన్నత శిఖరాలలో ఉన్నతమైన పదవుల్లో ఉండాలని ఆయన కోరారు.చిన్నప్పటినుండి మహిళలు చైతన్యవంతం వైపు అడుగులు వేయగలరని కోరారు. మహిళలు లేకపోతే సృష్టి లేదు అని మహిళల్ని సమాజంలో గౌరవించాలి అని ప్రతి ఒకరు కోరుకోవాలి.మహిళ లు ఏ రంగంలో కూడా తక్కువ కాదని ప్రతిఒక్కరుముందుదుండాలనిఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ మహిళా పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసిన మంత్రి కొండా సురేఖ

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(నవీన్):



రాష్ట్రంలో ఉన్న పెండింగులో ఉన్న రైల్వే పనులు చేయాల్సిన కార్యక్రమాల గురించి అర్ధగంటకు పైగా మాతో చర్చించి సానుకూలంగా స్పందించారు.వరంగల్ కు సంబంధించి మేము అడిగిన సమస్యకు తో పాటు వరంగల్ రింగ్ రోడ్డు వస్తామని స్వయంగా ఒప్పుకున్నందుకు ధన్యవాదాలు.కాజీపేట డివిజన్ సపరేట్గా ఏర్పాటు చేయాలని కోరాం.డోర్నకల్ భద్రాచలం రైల్వే లైన్ ఉంది కానీ బ్రిడ్జి పూర్తి కాలేదు... దానిపై విజ్ఞప్తి చేసినం.ఇక్కడ ఉన్నటువంటి బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలను కూడా వినతి పెట్టాను.ఆంధ్రాలో ఐదు డివిజన్లు ఉన్నాయి. హైదరాబాద్ తర్వాత పెద్ద మహా నగరం వరంగల్ కు ఎయిర్పోర్ట్ వచ్చింది.ఎవరో వచ్చి మెమిచ్చాం అని చెప్పుకుంటే పర్వాలేదు.రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం వరంగల్ అభివృద్ధి చేస్తామని మాటలతో కోటలు కట్టింది కానీ తప్ప ఏం చేయలేదు.ఇండస్ట్రీస్ రాలేదు రావాల్సినటువంటి ఎయిర్పోర్ట్ ఎప్పుడో రావాల్సి ఉన్నా రాలేదు.మా అందరి కృషితో రైల్వే లైన్ల విస్తరణ ఏర్పాట్లు సాధించుకుందాం.చాలా కాలంగా ప్రజలకు ఉపయోగపడే పనులు పెండింగ్లో ఉన్నాయి.అన్నింటిని అభివృద్ధి చేసుకునే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వంలో మేమంతా పనిచేస్తున్నాం.దశాబ్దాల కాలంగా పెండింగ్లో ఉన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ రైల్వే డివిజన్ సహా తదితర అంశాలపై విజ్ఞప్తి చేశాం.వాటన్నిటిపై ఆయన సానుకూలంగా స్పందించారు.బిజెపిలో గెలిచిన మంత్రులు ఎమ్మెల్యేలు ఏమీ పట్టనట్టుగా ఉండడం బాధాకరం.ఇకనుంచి అయినా పార్టీలను పక్కనపెట్టి అందరం అభివృద్ధిపై దృష్టి సారించాలి.ప్రతి అభివృద్ధి పనులకు మీరు సహకరించాల్సిన అవసరం ఉంది.వరంగల్ అతిపెద్ద రెండో రాజధానిగా ముఖ్యమంత్రిగా చేయాలనుకుంటున్నారు.వరంగల్లో ఎయిర్పోర్ట్ అందుబాటులోకి వస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుంది.కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కి సంబంధించి కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు.కాజీపేట రైల్వే జంక్షన్ ను కాజీపేట్ డివిజన్ గా మార్చాలని ప్రతిపాదనను కేంద్ర రైల్వే శాఖ ముందు పట్టడం జరిగింది.వరంగల్లో ఎయిర్పోర్టు కళా సాకారం అవుతున్న వేళ దానికి అనుగుణంగా రైలు మార్గాన్ని ఏర్పాటు చేయాలని కోరాం..అందుకు స్పందించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వరంగల్ ఓఆర్ఆర్ చుట్టూ రైల్వే సదుపాయాన్ని ఇవ్వడంతో పాటు చింతనపల్లి లో ఉన్న కాకతీయ టెక్స్టైల్ పార్కుకు కావలసిన విధంగా రైలు మార్గాలను ఏర్పాటు చేయాలని రైల్వే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తాను

– బీ ఆర్ ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, సంఘం సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని ప్రజలు విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ప్రజలందరికీ ప్రతిరోజు అందుబాటులో ఉంటానని తెలిపారు.మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ ల దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.అదే విధంగా పలు శుభ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను పలువురు అందజేశారు..

# సిపిఐ సీనియర్ నాయకులు కూతురు భద్రారెడ్డి గారి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

– పంజాల రమేష్ ( సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ) .

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 08 మార్చి 2025.

చెన్నారావుపేట మండల కేంద్రంలో సిపిఐ సీనియర్ నాయకులు కూతురు భద్రారెడ్డి రెడ్డి గారు అనేక సంవత్సరాలు చెన్నారావుపేట మండల పార్టీ కార్యదర్శిగా, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా, కమ్యూనిస్టు పార్టీ ప్రజాసంఘాల బలోపేతం కోసం నమ్మిన సిద్ధాంతం కోసం నిబద్ధత కలిగిన నాయకునిగా పనిచేస్తూ ప్రజలకు అండదండగా ఉంటూ పార్టీని బలోపేతం చేసినటువంటి వారిలో ఒకరు భద్రారెడ్డి గారు వారు మరణించడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని , మృతదేహంపై పంజాల రమేష్, పత్తి అనంతరెడ్డి, గోవర్ధన్, మియాపురం గోవర్ధన్ ఎర్ర జెండా కప్పి ఘనమైన నివాళులు అర్పించారు. వారు నమ్మిన సిద్ధాంతాన్ని భావితరాలకు అందే విధంగా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ఆయన సేవలను ప్రజల్లోకి తీసుకుపోయి గ్రామాలలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి కృషి చేయాలని, దోపిడీ ,పీడనలేని సమ సమాజ వ్యవస్థ స్థాపన కోసం భద్ర రెడ్డి ఏ సిద్ధాంతం కోసమైతే పనిచేశారో సిద్ధాంతాన్ని సాధించడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఐ చెన్నారావుపేట మండల కార్యదర్శి పత్తి అనంతరెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మియాపురం గోవర్ధన్, సిపిఐ పార్టీ నాయకులు గుగులోతు నరసింహ, వల్లభ సారయ్య, ముదురు కట్టయ్య, జన్ను సమ్మయ్య, వయోవృద్ధుల సంఘం అధ్యక్షులు ఈగ సత్యనారాయణ , తదితరులు పాల్గొన్నారు





# మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుల సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





వ్యవసాయ మార్కెట్ కమిటీ మధిరలో చైర్మన్ బండారు నరసింహారావు అధ్యక్షతన మధిర మార్కెట్ కమిటీ య్యొక్క 2025-26 సంవత్సరపు బడ్జెట్ అంచనాల సమావేశము జరిగినది.ఈ సమావేశం లో పలు అంశాలపై చర్చించినారు ముఖ్యంగా రైతుల కోసం గతంలో పెట్టిన రైతుభందు పథకం యధావిధిగా కొనసాగించాలని,మధిర మార్కెట్ ను రెగ్యులర్ మార్కెట్ గా మార్చుటకు,కొత్త గోడౌన్ ల నిర్మాణం,షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం,సోలార్ ఎనర్జీ ఏర్పాటు సాధ్య సాధ్యాలపై సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైతే డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో మాట్లాడి మధిర మార్కెట్ ను మరింత అభివృద్ధి చేయుటకు అంగీకారం తెలుపుతూ తీర్మానించారు.కార్యక్రమములో మార్కెట్ కమిటీ కార్యదర్శి కె.చంద్రశేఖర్ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి మార్కెట్ కమిటీ సూపర్వైజర్ డి.దినేష్ కుమార్,బిడ్ క్లర్క్ సి హెచ్ బాలాజీ మరియు పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

# స్త్రీ లేనిది సమాజంముందుకునడవదు

-బాలానగర్ సీఐ నర్సింహారాజు ప్రజా గొంతుక కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ శ్రీ శ్రీ నగర్ సీఐటీయూ భాస్కర్ రావు భవన్ లో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా కార్మికుల ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ కీ ముఖ్య వక్తగా బాలానగర్ సీఐ నర్సింహారాజు, సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ దేశాల అభివృద్ధి లో మహిళా పాత్రనే కీలకం మార్పు అనేది ఎక్కడ నుండో కాదు మన ఇంటి నుండే మొదలు కావాలని అన్నారు. మహిళలు అన్ని రంగాలలోకీ రావాలని అన్నారు. మన కడుపు లో పుట్టిన అమ్మాయి నీ, అబ్బాయి అయినా ఇద్దరినీ ఒకే లా పెంచాలని అన్నారు. ఇద్దరికీ సమాజం యొక్క పరిస్థితి లు చెప్పుతూ ఉండాలి అని అన్నారు. లింగ వివక్ష కు అవకాశం ఇవ్వకూడదు అని అన్నారు. అనంతరం శ్రామిక మహిళాలకు సన్మానం చేసారు. ఈ కార్యక్రమం లో ఆశ వర్కర్స్ అంగన్వాడీ టీచర్స్ అనిత, సబియా, భాషమ్మ, దీప్తి, జినా మౌనిక, భాగ్యలక్ష్మి, సంతోష్ భాయ్, వినోద, జైథున్, సంగీత, అంబికా, లక్ష్మి సౌజన్య, శిరీష, జి. సుగుణ, ధర్మ రావు, స్వర్ణ, కవిత, మంజుల, సౌగభ్యమ్మ, పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.



# మధిరలో 100 పడకల హాస్పిటల్ నిర్మాణం భట్టి కృషి వలన వచ్చిందే

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మీరు కమిషన్లు తీసుకొని పనులు చేసి ఉంటారు అందుకే రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని ఇంటికి పంపించారు. మధిర నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుంటే చూసి తట్టుకోలేకపోతున్నా బిఆర్ఎస్ నాయకులు. ప్రజా ఆరోగ్యం పై ప్రజా ప్రభుత్వం దృష్టి పెట్టడం వలనే హాస్పిటల్స్ ని 50 పడకల హాస్పిటల్ గా అప్ గ్రేడ్ చేయడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్ర విభజన కాక ముందు నుండి భట్టి విక్రమార్క శాసనసభ ఉప సభాపతిగా ఉండి మధిరలో వంద పడకల హాస్పిటల్ కోసం కృషి చేశారు. శాసనసభలో మధిర పట్టణంలో వంద పడకల ఆసుపత్రి ఆవశ్యకతను వివరించి మధిరలో వంద పడకల హాస్పటల్ కోసం పట్టుబట్టి సాధించింది మల్లు భట్టి విక్రమార్కనే. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత చివరి సంవత్సరంలో హడావుడిగా శంకుస్థాపన చేసి నిర్మాణం పూర్తి చేయకుండా అసంపూర్తిగా వదిలేస్తే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిర్మాణం చేసి పూర్తిస్థాయిలో డాక్టర్స్ తో హాస్పిటల్ ఓపెన్ చేయాలని యుద్ధ ప్రాతిపదికన భట్టివిక్రమార్క ప్రయత్నం చేస్తున్నారు, దానితోపాటు మిగతా మండలాల్లో కూడా 50 పడకల హాస్పటల్ మంజూరు చేశారు. ఐదు సంవత్సరాలు జడ్పీ చైర్మన్ గా బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉండి వంద పడకల హాస్పిటల్ నిర్మాణాన్ని పట్టించుకోకుండా ఈరోజు హడావుడిగా ప్రారంభించాలని ఆందోళన చేయటం మిమ్మల్ని చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉంది. వాస్తవాలు గ్రహించకుండా మాట్లాడటం విడ్డూరంగా ఉంది. పది సంవత్సరాలుగా మీరు మధిర నియోజకవర్గానికి చేయలేని అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక సంవత్సరకాలంలో ఎంత అభివృద్ధి చెందిందో మధిర నియోజకవర్గ ప్రజలకు తెలుసు కమిషన్లు తీసుకొని అభివృద్ధి చేసిన చరిత్ర మీది, మధిర నియోజకవర్గ అభివృద్ధికి కంకణం కట్టుకున్న మల్లు భట్టి విక్రమార్క గారు అభివృద్ధికి శ్రీకారం చుడితే దాన్ని చూసి ఓర్వలేక తమ ఉనికి ఎక్కడ కోల్పోతామో అని భయపడి నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు. అభివృద్ధి జరిగితే ప్రజలకు ఉపయోగంగాని పాలకుల కాదని గ్రహించాలి మీ తాటాకు చప్పుళ్ళకు భయపడేది లేదు అభివృద్ధి అంటేనే భట్టి.. పూర్తిస్థాయి వైద్యులతో, సిబ్బందితో అత్యాధునిక యంత్రాలతో త్వరలోనే వంద పడకల ఆసుపత్రి ప్రారంభోత్సవం అవుతుంది అన్నారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ పత్తేపరపు సంగయ్య మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య పగిడిపల్లి దేవిడ్ బొల్లెద్దు రాజేంద్ర, కోట దేవిడ్ మైలవరం చక్రి ఆత్మ కమిటీ డైరెక్టర్ అల్లాడి గోపాలరావు కాంగ్రెస్ నాయకులు బొల్లె పోగు సత్యానందం ఓబుల లక్ష్మారెడ్డి దూదేకుల జానీ మీనుగు చైతన్య మొదలగు వారు పాల్గొన్నారు.

# జాలిముడి ప్రాజెక్టు గురించి మాట్లాడే అర్హత లేని వాళ్ళు ఆ ప్రాజెక్టు గురించి మాట్లాడటం అవివేకం

అద్దంకి రవికుమార్.. ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ జాలిముడి ప్రాజెక్టు దండగ దీనివల్ల ఉపయోగం లేదు అని ప్రచారం చేసిన మీ పార్టీ మీ పార్టీ నాయకులు జాలి ముడి ప్రాజెక్టును పూర్తి చేయలేదు రైతులకు అన్యాయం జరుగుతుందని ప్రెస్ మీట్ పెట్టడానికి సిగ్గుండాలి కాసుల కోసం కక్కుర్తి పడి కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తే సంవత్సరం తిరగకుండానే ఎటువంటి వరద రాకపోయినప్పటికీ పిల్లర్లు మొత్తం కృంగిపోయి ఊర్లు ఊర్లు కొట్టుక పోకుండా ఉండటం కోసం అందులో నీళ్లు ఖాళీ చేయాల్సిన పరిస్థితి వచ్చింది దాని గురించి మీ ముఠామేస్త్రి కానీ భజనపరులు గాని ఏనాడైనా మాట్లాడారా10 సంవత్సరాల క్రితం నిర్మించిన జాలిముడి ప్రాజెక్టు మొన్న వచ్చిన వరదలకు కాంక్రీట్ బెడ్ కొట్టుకుపోతే రెండు సంవత్సరాల క్రితం కట్టినది కొట్టుకుపోయిందని కళ్ళు లేని కబోదు వలె ఈరోజు ఓ నాయకుడు ప్రెస్ మీట్ రిలీజ్ చేయడం పట్ల చుట్టుపక్కల గ్రామాల రైతులు నవ్వుకుంటున్నారు జాలిముడి ప్రాజెక్టుకు గత పది సంవత్సరాల్లో రెండు రూపాయలు కూడా ఖర్చు చేయని మీపార్టీ ఆ గ్రామానికి చెందిన వ్యక్తిగా ఉండి నిధులు రాబట్టడం చేతగాక కనీసం వ్యవసాయమే చేయని మీరు ఈరోజు మీపార్టి మరియు మీ నాయకుడు ఆదేశించారని మీడియా ముందుకు వచ్చి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు గా ఉంది. గత పది సంవత్సరాల నుండి జాలి ముడి ప్రాజెక్టు ద్వారా భూ సేకరణ లో నష్టపోయిన రైతులకు మీరు ఒక రూపాయి అయినా చెల్లించారు మా ప్రభుత్వంలో కేటాయించిన నిధులను నష్టపరిహారం చెల్లించిందే తప్ప మరి ఏ రకమైన పరిహారాలు మీరు అందించడం చేతకాలేదునిజంగా నువ్వు రైతువు అయితే రామచంద్రాపురం జాలిమూడి మల్లారం రొంపిమల్ల సిరిపురం వంగవీడు గ్రామాల వరకు రైతులందరిని పిలిచి జాలిముడి ప్రాజెక్టు ద్వారా నీరు అందిందో లేదో చర్చ పెడదాం మీకు దమ్ముంటే చర్చకు రండి ఆ చర్చలో ఎంతమంది రైతులు జాడిముడి ప్రాజెక్టు ద్వారా లబ్ధి పొందారు మీ ఎదురుంగనే చెబుతారుకమిషన్లకు స్కీమ్ లకు స్కామ్ లకు లీకేజీలకు ప్రసిద్ధి పొందిన మీరు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ నియోజకవర్గ అభివృద్ధి కొరకు తీసుకొస్తున్న నిధులను చూసి భవిష్యత్తులో మరోసారి గెలిచే అవకాశం లేదని భయంతో ఏదో ఒకటి మాట్లాడి ప్రజల్లో మెప్పుపొందించుకోవాలని మీరు వల్లించే శ్రీరంగ నీతులను వినే వారెవరు లేరు అబద్ధాలు మాట్లాడే వైఖరి మార్చుకొని జరిగే అభివృద్ధిని కళ్ళతో చూసి ఇంకా ఏమైనా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలేమో ప్రతిపక్ష పాత్రలో ఉన్న మీరు ఉచిత సలహాలు ఇస్తే మంచిది అని హెచ్చరించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్

# సదరం సర్టిఫికెట్ విధానానికి స్వస్తి.జిల్లా కలెక్టర్లకు సెర్ఫ్ సీఈవో ఆదేశాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



సదరం సర్టిఫికెట్ విధానానికి స్వస్తి.. జిల్లా కలెక్టర్లకు సెర్ఫ్ సీఈవో ఆదేశాలుదివ్యాంగులకు యూడిఐడి నెంబర్ జనరెట్ చేయాలని సేర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి దివ్యాంగులకు యూడిఐడి నెంబర్ జనరెట్ చేయాలని పంచాయతీరాజ్ కార్యదర్శి దివ్య దేవరాజన్ జిల్లా కలెక్టర్లకు ఆదేశించారు. ఇవాళ జిల్లా కలెక్టర్లతో దివ్యదేవరాజన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ లపై సమీక్ష నిర్వహించారు. ఆయా జిల్లా కలెక్టర్లు పాల్గొన్న ఈ సమీక్షలో దివ్య దేవరాజన్ మాట్లాడుతూ.సదరం సర్టిఫికెట్ ఉన్న ప్రతి దివ్యాంగులకు డిఆర్ డిఓలు యూడిఐడి జనరెట్ చేయాలన్నారు.మార్చి 1 నుంచి సదరం సర్టిఫికెట్ విధానానికి స్వస్తి పలికి వాటి స్థానంలో మీ సేవా కేంద్రాల ద్వారా నూతనంగా యూడిఐడి కార్డుల జారీ చేయాలన్నారు. యూడిఐడి కార్డుల దివ్యాంగులకు ఇతర రాష్ట్రాల్లో కూడా ఉపయోగపడుతాయని చెప్పారు. సోలార్ విద్యుత్ ప్లాంట్ల డీపీఆర్ లను తయారు చేయాలన్నారు.కాగా దివ్యాంగుల కోసం ఒక జాతీయ డేటాబేస్ ను రూపొందించడం ఈ యూడీఐడీ ప్రాజెక్టు లక్ష్యం. దీని వల్ల దేశంలోని వికలాంగుల పూర్తి వివరాలు కేంద్ర ప్రభుత్వం వద్ద ఉంటాయి. ఈ స్కీమ్ కింద వైకల్యం ఉన్న వ్యక్తులకు యూనివర్సల్ ఐడీ, వైకల్యం సర్టిఫికేట్ లను అందించడం ఈ ప్రాజెక్టు లక్ష్యం.

# మార్గదర్శకులుగా నిలిచిన మహిళ






ప్రజా గొంతుక న్యూస్ మార్చి 8 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

(కొత్తగూడెం )ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, సమాజంలో మార్పునకు మార్గదర్శకులుగా నిలిచిన మహిళలను స్మరించుకుందాం. వారి అంకితభావం, ధైర్యం, పట్టుదల నేటి తరానికి స్ఫూర్తినిస్తున్నాయి.వివిధ రంగాల్లో మహిళల విజయాలు: విద్య, ఆరోగ్యం, శాస్త్ర సాంకేతిక రంగాలలో మహిళలు విశేషమైన విజయాలు సాధించారు. రాజకీయ, సామాజిక రంగాలలో మహిళలు నాయకత్వ పాత్రలను పోషిస్తున్నారు. ఈ కార్యక్రమంలోవ్యాపార, పారిశ్రామిక రంగాలలో మహిళలు తమదైన ముద్ర వేస్తున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా తనదైన శైలిలో ప్రజల పట్ల ,వృత్తిపట్ల, అంకితభావం సేవ చేస్తున్న మహిళ బి శంకరమ్మ ఫ్యాన్ ఇండియా సోకియో కల్చరల్ అసోసియేషన్ హైదరాబాద్ ప్లాంటోరియంలో సైన్స్ సెంటర్ నందు భాస్కర్ ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఇన్స్పైర్ వుమెన్ పురస్కారం 2025 దేశంలోని ఆరు రాష్ట్రాలకు చెందిన మహిళలకు 23 మంది మహిళలకు ఈ పురస్కారాన్ని అందజేశారు ఈ అవార్డులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో నర్సింగ్ ఆఫీసర్ గా పని చేస్తున్న బి శంకరమ్మ కు సినీ హీరో సుమన్ తల్వార్ ప్రముఖ సినీనటి దివ్యవాణి చేతులు మీదుగా ఇన్స్పైరింగ్ ఉమెన్ జాతీయ పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సెంట్రల్ మినిస్టర్ వేణుగోపాల చారి ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ విశిష్ట సేవలు అందించిన వారికి మహిళా దినోత్సవ సందర్భంగా అభినందనలు తెలియజేశారు అవార్డు గ్రహీతలను ఉద్దేశించి మాట్లాడుతూ బాధ్యత మరింత పెరిగిందని ప్రజలకు మరిన్ని సేవలందించాలని రానున్న దినాల్లో ఇంకా గొప్ప పురస్కారాలు అందుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో చిలువుల బాల రెడ్డి, రొయ్యూరు శేష సాయి ధారావత్ బాల్సన్ నాయక్, కే శెట్టి కుమార్ ,గంజి నరసింహారావు, మహాలక్ష్మి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం – 08 మార్చి సందర్భంగా , మహిళలందరికి శుభాకాంక్షలు తెలిపిన గాయత్రి పబ్లిక్ స్కూల్, యాజమాన్యం.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 08 మార్చి 2025.




అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 పురస్కరించుకొని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన పాఠశాల యాజమాన్యం. పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రపంచ మహిళా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా , పాఠశాల ప్రిన్సిపాల్ వి. విష్ణుబాబు మాట్లాడుతూప్రతి సంవత్సరం మార్చి 8న, అంతర్జాతీయ మహిళా దినోత్సవం (%×ఔణ%) ను వివిధ విభాగాలలో మహిళలు సాధించిన విజయాలను గౌరవించడానికి మరియు ప్రపంచవ్యాప్తంగా లింగ సమానత్వాన్ని పెంపొందించడానికి జరుపుకుంటారు. తల్లులు, సోదరీమణులు, భార్యలు, సహోద్యోగులు మరియు స్నేహితులుగా, మహిళలు పోషించే అమూల్యమైన పాత్రలను అభినందించడానికి ఇది ఒక అవకాశం ఒక భావించాలని, మహిళలు కుటుంబానికే అంకితం కాకుండా, బాగా చదువుకొని మహిళలందరూ పురుషులతో పాటు సమానంగా అని రంగాలలో, విశేషమైన కృషిని సాధించాలని, ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలని, వాళ్లకు ఎల్లవేళలా రక్షణగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాయత్రి స్కూల్ చైర్మన్ వి. రాధిక మరియు ఆమె సోదరీమణులైన ఆర్. రవళి , జి. రమ్య , టి. వీణ మరియు ఆడపడుచు సి హేచ్. అర్పిత , తల్లి గారైన కన్యాకుమారి పాల్గొన్నారు.అదేవిధంగా గాయత్రి పాఠశాలకు చెందిన మహిళ ఉపాధ్యాయులు పి. ప్రియాంక , టి. హేమ , ఎం. ప్రియాంక లు మరియు విద్యార్థి విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం స్ఫూర్తితోసాధికారత సాధిద్దాం

నేదునూరి జ్యోతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



శ్రామిక మహిళల పనిగంటల తగ్గింపు కోసం సమాన పనికి సమాన వేతన ల కోసం జీవన పరిస్థితులను మేరుగు కోసం ఆరోగ్య హక్కులు మహిళలకు రక్షణ, నిర్వహించిన మహిళా పోరాటల సాధించిన ఘనతకు నిర్వహించిన మహిళా దినోత్సవాలు ఉత్సవాలుగా మారుతున్నాయని మహిళల హక్కులు హరించబడుతున్నాయని లింగ సమానత్వం మహిళలపై దాడులు పెరుగుతున్నాయని మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి ఆవేదన వెలిబుచ్చారు. మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట సిపిఐ కార్యాలయంలో ఉజ్జిని హైమావతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ కేంద్రాల్లో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత భేటీ పడవో బేటీ బచావో వంటి నినాదాలు కాగితాలకే పరిమితం అయ్యాయని మహిళలపై దాడులు అత్యాచారాలు పెరుగుతున్న నిందితులను బహిరంగంగా సమర్ధించడం జరుగుతుందని ఆసిఫా ఉన్నావ్ అత్రాస్ బిలకీస్ భానో మణిపూర్ లాంటి దారుణ సంఘటనలలో న్యాయం కొరకు ఏళ్ల తరబడి పోరాడవలసిన పరిస్థితి దాపురించిందని జ్యోతి విమర్శించారు. సనాతన ధర్మం పేరుతో మహిళలను రెండవ స్థాయి పౌరులుగా చూస్తున్నారని రాజకీయ స్వార్థం కోసం మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేస్తున్నారని మహిళల వ్యాపార వస్తువుగా చూస్తున్నారని మద్యం మత్తులో మహిళలపై హింస పెరిగిపోతుందని వీటిని అరికట్టడంలో పాలకులు తీవ్రంగా విపల మైనారని ఆరోపించారు. మహిళలపై అత్యాచారాలు అరికట్టడానికి సామాజిక అసమానతలు రూపుమాపడానికి మహిళలంతా ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. మహిళా సమాఖ్య రాష్ట్ర కోశాధికారి జే.లక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతుందని విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు లైసెన్సులు ఇవ్వడం వల్ల మద్యం మత్తులో మహిళలపై దాడులకు పాల్పడుతున్నారని గంజాయి వంటి మాదకద్రవ్యాలు మత్తులో యువత పక్కదోన పడుతున్నారని పబ్బుల సంస్కృతితో నాగరిక పేరుతో విష సంస్కృతి విలయ తాండవం చేస్తుందని పోరాడు సాధించుకున్న చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని అసంఘటిత రంగాలలో పనిచేసే మహిళలకు సరైన వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని పోషకాహారం లోపంతోటి చాలామంది మహిళలు అనేక వ్యాధుల బారిన పడుతున్నారని అందరికీ ఆరోగ్యం అందరికీ విద్య బాధ్యత ప్రభుత్వాలు దే నని లక్ష్మి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు మాధవి, సహాయ కార్యదర్శి ప్రమీల, నర్సమ్మ, పి.సింధూరి, అరుణ దేవి వి.లక్ష్మి, మహేశ్వరి,గోవిందమ్మ, కీర్తన,సీహెచ్ నాగమణి, సోమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.

ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల శ్రీనివాసరావు
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,8/03/2025పినపాక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.పినపాక,నియోజకవర్గం .ఉప్పాక లోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా లిమహిళా దినోత్సవలికార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా.స్థానిక సెక్రెటరీ అరుణశ్రీ, అంగన్వాడి టీచర్లు,ఆయాలు, గ్రామ మహిళలు, పాల్గొని ఈ కార్యక్రమం ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది..



## నూతన వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసి సభ్యులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి గారు

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 8, కొండమల్లేపల్లి.

దేవరకొండ మాజీ జడ్పీటీసీ మారుపాకుల అరుణ సురేష్ గౌడ్ గారి పిలుపు మేరకు మాజీ సర్పంచ్ మరుపాకుల భారతమ్మ నారాయణ గౌడ్ గారి కుమార్తె వివాహ (రిసెప్షన్) వేడుకల్లో భాగంగా దేవరకొండ పట్టణంలోని డిండి రోడ్డు లో గల సాయి శివ గార్డెన్ లో జరిగిన వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి సభ్యులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి గారు.

# మహిళా చైతన్యమే సమాజ చైతన్యం.

మధిర రూరల్ ఎస్సై లక్ష్మీభార్గవి.
ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు







టిఎస్ యుటిఎఫ్ మధిర డివిజన్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు.మహిళా ఉపాధ్యాయులకు క్రీడా పోటీల నిర్వహణ-బహుమతుల పంపిణీ.అతిధులుగా హాజరైన ప్రముఖ గైనకాలజిస్ట్ లిడాక్టర్ మనోరమా రెడ్డి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎన్. హైమవతి ఎన్ విజయ.మహిళలు చైతన్యం పొందినప్పుడే సమాజం చైతన్యవంతం అవుతుందని మధిర గ్రామీణ సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ భార్గవి అన్నారు మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిరలోని ఇండోర్ స్టేడియం నందు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నాగినేని హైమావతి మరియు నండూరి విజయ తో కలసి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా మహిళా ఉపాధ్యాయుల క్యారమ్స్ పోటీలను ప్రాంభించి, అనంతరం టీ ఎస్ యూ టీ యఫ్ ఉపాధ్యాయురాలు కాజా సునీత అధ్యక్షతన జరిగిన సదస్సులో మహిళా రూరల్ ఎస్ ఐ లక్ష్మీ భార్గవిమాట్లాడుతూ, పూర్వకాలంలో మహిళలు కేవలం వంటగదికి మాత్రమే పరిమితమయ్యే వారని తదనంతరం మహాత్మ జ్యోతిబా పూలే వంటి వారి ఆదర్శాలను పునికి పుచ్చుకొని విద్యావంతులుగా మారి ఈనాడు అన్ని రంగాలలో మహిళలు రాణిస్తున్నారని అన్నారు.. సమాజంలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర గణనీయమైనదని కుటుంబ విషయాలను చక్కదిద్దుకుంటూనే ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధిస్తూ సమాజంలో ఉన్నటువంటి లింగ వివక్షత ఆడపిల్లల పట్ల లైంగిక దాడులు సమాజ వ్యతిరేక కార్యక్రమాలలో విద్యార్థులను చైతన్యం చేస్తూ భావి భారత పౌరులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత మహిళా ఉపాధ్యాయుల మీద ఉందని..మహిళలకు మహిళా చట్టాల పట్ల అవగాహన కల్పించాలని ఆమె ఉపాధ్యాయులను కోరారు. టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవడం మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించటం శుభపరిణామమని అన్నారు.ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన ప్రముఖ గైనకాలజిస్ట్ రమా హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ పి.మనోరమారెడ్డి మహిళలు ఆరోగ్య విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు ముఖ్యంగా గైనిక్ సంబంధ వ్యాధులు- నివారణ చర్యలు తదితర విషయాలను గురించి వివరించారు.మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు కేరమ్స్ షటిల్, టెన్నికాయిట్ మ్యూజికల్ చైర్స్ స్పూన్ మార్బుల్.తదితర క్రీడలను నిర్వహించి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మహిళ నాయకులు శ్రీమతి జీవీఎంఎస్ రాణి డి కవిత చెడే రాణి, వి నాగమణి కృష్ణప్రియటీవీ రమాదేవి షేక్ హసీనా బేగం, శోభారాణి సంధ్య లక్ష్మి జే విజయ,శాంతి కుమారి, రమాదేవి భూలక్ష్మి విజయలక్ష్మి స్వర్ణలత సుశీల జ్యోతి శివ పార్వత విజిత పావని హిమాంబి ఎం. జ్యోతి వై.స్వాతి శ్రావణి, విజయలక్ష్మి శిరీష మొదలగువారు పాల్గొన్నారు.

# భద్రారెడ్డి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

పంజాల రమేష్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు
ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

చెన్నారావుపేట మండల కేంద్రంలో సిపిఐ సీనియర్ నాయకులు కూతురు భద్రారెడ్డి రెడ్డి గారు అనేక సంవత్సరాలు చెన్నారావుపేట మండల పార్టీ కార్యదర్శిగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కమ్యూనిస్టు పార్టీ ప్రజాసంఘాల బలోపేతం కోసం నమ్మిన సిద్ధాంతం కోసం నిబద్ధత కలిగిన నాయకునిగా పనిచేస్తూ ప్రజలకు అండదండగా ఉంటూ పార్టీని బలోపేతం చేసినటువంటి వారిలో ఒకరు భద్రారెడ్డి గారు వారు మరణించడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు వారి మృతదేహంపై పంజాల రమేష్ పత్తి అనంతరెడ్డి గోవర్ధన్ మియాపురం గోవర్ధన్ ఎర్ర జెండా కప్పి ఘనమైన నివాళులు అర్పించారు అని వారు నమ్మిన సిద్ధాంతాన్ని భావితరాలకు అందే విధంగా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ఆయన సేవలను ప్రజల్లోకి తీసుకుపోయి గ్రామాలలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి కృషి చేయాలని చెప్పి నారు దోపిడీ పీడనలేని సమసమాజ వ్యవస్థ స్థాపన కోసం భద్ర రెడ్డి ఏ సిద్ధాంతం కోసమైతే పనిచేశారు ఆ సిద్ధాంతాన్ని సాధించడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ చెన్నారావుపేట మండల కార్యదర్శి పత్తి అనంతరెడ్డి సిపిఐ జిల్లా సమితి సభ్యులు మియాపురం గోవర్ధన్ సిపిఐ పార్టీ నాయకులు గుగులోతు నరసింహ వల్లభ సారయ్య ముదురు కట్టయ్య జన్ను సమ్మయ్య వయోవృద్ధుల సంఘం అధ్యక్షులు ఇగ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



# 8/3/2025 జోగులాంబ గద్వాల

ప్రజా గొంతుక న్యూస్ గద్వాల్





చలో ఖమ్మంలో ఈనెల 11న జరుగు రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న తొమ్మిదవ వర్ధంతి సభను జయప్రదం చేయండి సిపిఐ, ఎంఎల్, న్యూ డెమోక్రసీ పార్టీ, కార్యాలయంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, గోడపత్రిక విడుదలఈ సందర్భంగా సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు మాట్లాడుతూ..సిపిఐ, ఎంఎల్, న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి ప్రతిఘటన పోరాట యోధుడు అజ్ఞాత దళపతి అమరుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్ర బోస్ (రవన్న) తొమ్మిదవ వర్ధంతి ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో జరుగుతుంది అని అన్నారు. భూమికోసం భుక్తి కోసం ఈ దేశ ప్రజల విముక్తి కోసం సాయుధ పోరాటమే నిజమైన పోరాటపందాన్ని దృఢంగా నమ్మి ఆచరించి నక్సల్ బరి శ్రీకాకుళం తెలంగాణ సాయుధ పోరాట పందా వెలుగులో దున్నేవానికి భూమి కావాలని గోదావరి లోయ ప్రతిఘటన పోరాటపంద మార్గంలో 50 సంవత్సరాలు అజ్ఞాత జీవితం గడిపి ఆదివాసి హరిజన గిరిజన కార్మిక కర్షక విద్యార్థి యువజన మహిళ పేద ప్రజల కోసం నిత్యనిర్బంధా లను ఎన్కౌంటర్లను రాజ్యంసను ఎదుర్కొని సమరశీల ఉద్యమాలు నిర్వహించి ఆదర్శ విప్లవ కమ్యూనిస్టు యోధునిగా ప్రజల గుండెలలో నిలచిపోయినాడని, ఆయన చూయించిన బాటలో మనమందరం ఐక్యమై పోరాటాలు నిర్వహించిన నాడే ఆయనకు మనం ఇచ్చే నివాళి, కామ్రేడ్ రవన్న చూపిన ప్రతిఘటన పోరాటపు వెలుగు లో మనమందరం పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు , ది 11-3-2025 న ఖమ్మం లో జరుగు రవన్న 9 వర్ధంతి సభలో అధిక సంఖ్యలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి, జమ్మిచెడ్ కార్తీక్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు. బీరెల్లి దానయ్య, హరీష్ కుమార్, గంజిపేట కోలా అంజి, జమ్మి చెడు రామకృష్ణ, పగుల్ రాజ్, రంగస్వామి, మల్లెం దొడ్డి రాముడు, తదితరులు పాల్గొన్నారు.

# పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి -.

గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి సరితమ్మ. గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 8( ప్రజా గొంతుక):



మహిళా దినోత్సవ సందర్భంగా మున్సిపల్ మహిళా పారిశుధ్య కార్మికులను సన్మానించిన... జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ,మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ బి.ఎస్.కేశవ్,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్,యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిబెందలరాజేష్,అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ సర్కిల్ నందు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్ యూత్ కాంగ్రెస్ సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలుఘనంగానిర్వహించారు.ముఖ్య అతిధులుగా జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ, మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నాగ శిరోమణి,టిపిసిసి రాష్ట్ర నాయకులు గంజిపేట్ శంకర్, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు నల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్ హాజరై పట్టణ మున్సిపల్ పారిశుధ్య మహిళా కార్మికులు, మహిళా కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇందిరాగాంధీ విగ్రహాన్నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సన్మాన వేదికపై అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి,కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.నిత్యం ప్రజలకు సేవలు అందిస్తున్న మున్సిపల్ పారిశుధ్య మహిళా కార్మికులను ఘనంగా సత్కరించి చీరాల పంపిణీ చేసి వారి సేవలను సరితమ్మ కొనియాడారు.ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ...పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తారని,ఆత్మగౌరవంతో హక్కుల కోసం పోరాడుతూ ముందుకు సాగాలని, మహిళలు అన్ని రంగాల్లో పురుష లతో సమానంగా రాణిస్తున్నప్పటికీ ఇంకా వివక్షకు గురి అవుతూనే ఉన్నారని సరితమ్మ తెలిపారు. మహిళలు మరింత శక్తి వంచన లేకుండా కృషి చేసి దానిని రూపుమాపాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా మాజీ కౌన్సిలర్లు, కబీర్ దాస్,అనిత,నర్సింహులు, శరద సురేష్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సుకన్య భీమ్, మాజీ జిల్లా జనరల్ సెక్రటరీ ఇమ్మానుయేలు, జిల్లా జనరల్ సెక్రటరీ యేసు,సీనియర్ కాంగ్రెస్ జిల్లా నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖర్ రెడ్డి, డి.అర్.శ్రీధర్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి,కోటేష్, పటేల్ శ్రీనివాసులు,మాల మహానాడు శ్రీనివాసులు,టిఎన్ఆర్ జగదీష్, పెదొడ్డి రామకృష్ణ,సద్దనోముపల్లి గోపాల్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు నర్సింహులు, సంకటి రాజేష్ కుమార్,రాజ్ కుమార్,రాము నాయక్, అరగిద్ద తిమ్మప్ప, జగదీష్, రవి,కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి,ఓబులోనిపల్లి పరుష,ఆంజనేయులు,రంజిత్,మధు తదితరులు ఉన్నారు.



## బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి 100 కేజీల బియ్యం సహాయం

ప్రజా గొంతుక/వరంగల్/ ప్రతినిధి(నవీన్):

వరంగల్ తూర్పు తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్,మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆదేశాల మేరకు 41వ డివిజన్ ఇంచార్జ్ తుమ్మరపల్లి రమేష్,సోషల్ మీడియా ఇంచార్జి,మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ ఆధ్వర్యంలో ఇటీవల ఉర్సు బక్షిమోహల్ల చెందిన బిఆర్ఎస్ కార్యకర్త మహమ్మద్ ఫెరోజ్ తల్లి రూఖయ్య ఇటీవల మరణించగా వారి ఇంట్టి కి వెళ్లి 100 కేజీ బియ్యం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మంద సతీష్,పోలేపాక భాస్కర్,మహమ్మద్ ఫకీర్,మహమ్మద్ అజర్,మైదం బాలు,మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఒయాసిస్ పబ్లిక్ స్కూల్ లో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించిన జన్ను అరుణ పరంజ్యోతి

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(నవీన్):



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి ఒయాసిస్ విద్యాసంస్థల ట్రెజరర్ జన్ను అరుణ పరంజ్యోతి మహిళలు అన్ని రంగాల్లో రాణించి సమాజంలో మార్పు తీసుకురావాలని ఒయాసిస్ విద్యాసంస్థల ట్రెజరర్ జన్ను అరుణ పరంజ్యోతి అన్నారు.నగరంలోని దేశాయిపేట రోడ్ లో గల ఒయాసిస్ పబ్లిక్ స్కూల్ లో మహిళా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అరుణ పరంజ్యోతి మాట్లాడుతూ స్త్రీ అమ్మగా అమృతాన్ని పంచుతుంది,సహోదరిగా అభిమానాన్ని పంచుతుందని,భార్యగా అనురాగాన్ని పంచుతుందని,అత్తగా ఆలోచనలను పంచుతోందని,కూతురుగా ఆనందాన్ని పంచుతుందని,కోడలుగా ఆదరణ పంచుతుందని తెలిపారు.అర్థం చేసుకునే ఓర్పు అంతులేని సహనం,సాధించగలిగే మనోబలం గుండెల్లో దాచుకునే ఔదార్యం స్త్రీలోని సౌందర్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినులు,విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

ప్రజాగొంతుక,చౌడాపూర్:


ప్రతి గ్రామ పంచాయితీని అభివృద్ధిపథంలో తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది అని చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏల్పటి అశోక్ కుమార్ అన్నారు.శనివారం రోజున చౌడాపూర్ మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజిఎస్ నిదులు 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను మండల గ్రామ ప్రజలతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏల్పటి అశోక్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీలు అభివృద్ధి చెందినపుడే రాష్ట్రం,దేశం కూడా అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు.చౌడాపూర్ మండల కేంద్రానికి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నం అని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాము,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం,గ్రామ కమిటీ అధ్యక్షుడు యాదయ్య,ఉమాపతి రెడ్డి,చిన్నయ్య,కృష్ణయ్య,అంజి,గోపాల్,మల్లయ్య,సంపత్,సత్యం,సాయి,శరత్ కుమార్,మణికంఠ గ్రామ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.



## స్త్రీ లేకపోతే అసలు సృష్టి లేదు.బీసీ జేఏసీ కన్వీనర్, మారం శ్రీనివాస్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకిర్: మిర్యాలగూడ: మార్చి: 08

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మిర్యాలగూడ జ్యోతిబా పూలే భవనంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, కో కన్వీనర్ దాసరాజు జయరాజు మాట్లాడుతూ, “స్త్రీ ఎక్కడ గౌరవించబడుతుందో, అక్కడ దేవతలు నివాసం ఉంటారు. స్త్రీ లేకపోతే జననం లేదు, గమనం లేదు, జీవం లేదు, సృష్టే లేదు! సమాజాన్ని కంటిపాపలా కాపాడే స్త్రీమూర్తికి మన వందనం!” అని పేర్కొన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రతి మహిళ ఆర్థికంగా స్వయం సమృద్ధిగా ఉండాలని, సమాజంలో గౌరవంగా బతకాలనే లక్ష్యంతో అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళలందరి ముఖాల్లో చిరునవ్వు వెల్లవిరియాలని, ముక్కోటి దేవుళ్ల ఆశీర్వాదాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు మహిళా సోదరీమణులు సుజాత, శారద, నాగలక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## .రిసెప్షన్ వేడుకకు హాజరు అయిన.

జిల్లా బి ఆర్ఎస్ పార్టీ నాయకులు బాస్ హనుమంతునాయుడు,
గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి8( ప్రజా గొంతుక):

గద్వాల నియోజకవర్గం కె.టీ. దొడ్డి మండలం వెంకటపురం గ్రామంలో వెంకటేశ్వర్లు వారి కుమార్తె హరిణి వెడ్స్ కృష్ణమాచార్యులు, మరియు గట్టు మండలం ఆరగిద్ద గ్రామంలో ఆశన్న గాళ్ళ రంగస్వామివారి కుమార్తె విద్య శ్రీ వెడ్స్ నవీన్ కుమార్ ల రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను, అక్షింతలువేసి,ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపారు.

## మున్సిపల్ శానిటేషన్ కార్మికులను సన్మానించిన కేతిడి దీపక్ రెడ్డి

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(నవీన్):

అంతర్జాతీయ మహిళా జాతీయ దినోత్సవం సందర్భంగా హన్మకొండ 59వ డివిజన్ లో జిల్లా కమ్యునికేషన్ చైర్మన్ కేతిడి దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళా మున్సిపల్ కార్మికులను కేతిడి దీపక్ రెడ్డి సన్మానించారు.ఈ కార్యక్రమంలో 59వ డివిజన్ మహిళా అధ్యక్షురాలు తేళ్ల సుగుణ కిషోర్ పార్టీ శ్రేణులు అమిత్ కుమార్,శిరబోయిన సతీష్ తదితరులు పాల్గొన్నారు.





## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన రేగా

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం వెంకటాపురం గ్రామపంచాయతీలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో మొదటి బహుమతి తుమ్మలచెరువు,రెండవ బహుమతి వెంకటాపురం,మూడవ బహుమతి వెంకటాపురం జట్లు విజయం సాధించడంతో షీల్డ్ ను అందజేసి అభినందనలు తెలియజేసిన.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పినపాక మాజీ శాసనసభ్యుడు రేగా కాంతారావు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్,తుమ్మలచెరువు మాజీ ఎంపీటీసీ తాటి పూజిత,వెంకటాపురం మాజీ సర్పంచ్ మడకం సాదు,కోరేం రామారావు,బొర్రా శ్రీను,తాటి ఈశ్వర్,తాటి వెంకటేశ్వర్లు,సోయం కృష్ణమూర్తి,తాటి నాగేశ్వరరావు,కోండ్రు రాజు తదితర యువజన నాయకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి కి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

ప్రపంచ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మధిర రూరల్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మీ భార్గవి ని పుష్పగుచ్చం శాలువా తో సన్మానించిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ఈ సందర్భంగా సురంశెట్టి కిషోర్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు పురుషుల కంటే ఎక్కువగా అన్ని రంగాల్లో రాణిస్తూ తమ యొక్క సమర్థతను నిరూపించుకుంటున్నారని ఒకప్పుడు గృహానికి మాత్రమే పరిమిత అయినటువంటి మహిళా లోకం ఏ రోజు అంతరిక్షం లోకి వెళ్లే వరకు అభివృద్ధి చెందారని కావున మహిళ ఓ తల్లిగా చెల్లిగా గృహానిగా ఉద్యోగిగా సమాజంలో అన్ని రకాలైన పాత్ర నిర్వహిస్తుందని కావున వారిని గౌరవించుకోవడం మనందరి సామాజిక బాధ్యత అని తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరు సత్యనారాయణ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్ బాణావత్ రమణా నాయక్ మండల ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కోరంపల్లి చంటి రావిరాల సత్యనారాయణ సాకే దుర్గా తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ మహిళా దినోత్సవ పోరాటస్ఫూర్తితో శ్రామిక మహిళా హక్కుల కోసం ఉద్యమిద్దాం

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి (నవీన్):




వరంగల్ జిల్లా గీసుగొండ మండల కేంద్రం సిఐటియు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రామిక మహిళ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి మరియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడుతూ తమపై జరుగుతున్న దోపిడీ,పీడనలకు వ్యతిరేకంగా పని గంటల తగ్గింపుకు,పని పరిస్థితుల మెరుగుకై,వేతనాల పెంపుకై,ఓటు హక్కుకై సుదీర్ఘ పోరాటల ఫలితంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పడిందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి 115 ఏండ్ల చరిత్ర ఉందని,అంతకన్నా ఎక్కువ చరిత్ర ప్రపంచ వ్యాప్తంగా మహిళల పోరాటాలకు ఉందన్నారు. తరతరాల నుండి మన సమాజంలో ఆర్థిక అసమానతలు తీవ్రస్థాయిలో వేళ్ళూలుకొని ఉండటంమూలాన మహిళలు అవమానాలకు,హింసకు,దాడులకు గురౌతూనే ఉన్నారన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతో పురోగతిని సాధించామని అభివృద్ధి వైపుకు దూసుకుపోతున్నామని మన పాలకులు చెప్పుకుంటున్నప్పటికీ ఆడ పిల్లలపై,మహిళలపై అత్యాచారాలు,హింసాత్మక దాడులు,ప్రేమోన్మాద హత్యలు పెరుగుతున్నాయని,ఖాఫ్ పంచాయతీల పేరిట,పరువు హత్యల పేరిట,వరకట్న దురాచారాల పేరిట,గృహ హింస పేరిట భారతదేశ వ్యాప్తంగా దళిత,వెనుకబడిన,ముస్లిం,మైనారిటీ,గిరిజన,ఆదివాసీ మహిళలపై అమానుషంగా దాడులూ,హింస పెచ్చరిల్లుతుందన్నారు. ప్రభుత్వాలు మహిళాభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నామని చెప్పుక తిరుగుతున్నప్పటికీ శ్రామిక మహిళలకు విద్య,వైద్యం,ఉపాధి కల్పనలో ప్రభుత్వం మొండిచెయ్యే చూపెడతావుందన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న నిరుద్యోగం,ఆకలి,పేదరికం,ఆదాయ అసమానతలు,శ్రమదోపిడీ వల్ల శ్రామిక మహిళలు కునారిల్లిపోతున్నారు. ఒకవైపు చేద్దామంటే పని దొరకకపోవడం,పని దొరికినా తక్కువ వేతనాలు,అధిక పనిగంటలు,పని ప్రదేశాలలో లైంగిక వేధింపులు వంటి అనేక సమస్యలు మహిళలను వెంటాడుతున్నాయి. అందుకే అంతర్జాతీయ మహిళా దినోత్సవ పోరాట స్ఫూర్తితో సమాజంలో గౌరవంగా జీవించడం కోసం,ఉపాధికోసం,పని భద్రత కోసం,సమాన పనికి సమాన వేతనాల కోసం,ఉచిత విద్య-వైద్యం కోసం,శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా మహిళా హక్కుల కోసం పురుషులను కలుపుకొని ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు చినగారి రాణి,రజిత,అరుణ,రాధ,వనమాల,రాజేశ్వరి,పూల,స్వప్న,రఘుపతి,శిరీష,వరలక్ష్మి లు పాల్గొన్నారు.

# కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వాళ్లను గుర్తించండి

మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కొ ఆర్డినేటర్ అదుప మహేష్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(నవీన్):

కాంగ్రెస్ పార్టీ అధికారం ఉన్న లేకున్నా కాంగ్రెస్ పార్టీ కోసం 25 సంవత్సరాలు కష్టపడిన వారిని గుర్తించి నామినేటెడ్ పదవి ఇవ్వగలరని బీసీ సంక్షేమ రాష్ట్ర శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను వారి నివాసంలో 14 వ డివిజన్ ఏనుమాముల ఎన్టీఆర్ నగర్ గ్రామానికి చెందిన మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అదుప మహేష్ విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ ఏ ఐ సి సి పీసీసీ ఆదేశాల అనుసారంగా ఇటీవల నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ కష్టపడిన వారికి తగిన ప్రాధాన్యత గుర్తింపు ఉంటుందని అన్నారు. గత 25 సంవత్సరాలుగా తాను చేసిన సేవ కార్యక్రమాలను అందించడం జరిగిందని అన్నారు కష్టపడ్డ కార్యకర్తగా గుర్తించి రాష్ట్రస్థాయి నామినేట్ పదవి ఇవ్వగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సౌరం చిన్ని. సీనియర్ నాయకులు సౌరం ప్రభాకర్,సౌరం అభిలాష్,కోగిల సుధాకర్,యూత్ నాయకులు తోట రాకేష్ పాల్గొన్నారు





# ఆలయ నిర్మాణానికి భారీ విరాళం అందించిన పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 8 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం,పెద్ద గొట్టుముక్కల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ తల్లి ఆలయానికి తన వంతు సాయంగా ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి సభ్యులు పబ్బ మహేష్ గుప్తా గారు 1,11,000 (ఒక లక్ష పదకొండు వేల రూపాయలు ) ఇస్తానని మాట ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమం లో తాజా మాజీ ఉప సర్పంచ్ నవీన్ గారు మరియు పెద్ద గొట్టి ముక్ల ముదిరాజ్ సంగం సభ్యులు అందరు పాల్గొనటం జరిగింది.

# సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకోవాలి.తాటి నాగమణి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





చదువుతోనే స్త్రీ శక్తి పెంపు- ఐద్వ మండల అధ్యక్ష, కార్యదర్శులు తాటి నాగమణి పొదుపుగంటి సమ్మక్క భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేను మహిళా లోకం ఆదర్శవంతంగా తీసుకోవాలని ఐద్వ అధ్యక్ష, కార్యదర్శులు తాటి నాగమణి, పొదుపు కంటి సమ్మక్క పిలుపునిచ్చారు. శనివారం విజయ కాలనీ లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను నిర్వహింప చేయడానికి కదం తొక్కాలని వారు కోరారు. నానాటికి మహిళలపై పెరుగుతున్న వివక్షతను అడ్డుకొని స్త్రీని దేవతలా పూజించినప్పుడే దేశవ్యాప్తంగా సకల సంపదలు విరివిగా చేరతాయని వారు తెలిపారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం మహిళల పట్ల విద్వేషాన్ని రేకెత్తిస్తూ మహిళలు పరిమితి దాటి బయటికి రాకూడదని వచ్చిన వారి వారి హద్దుల్లోనే ఉండాలని అనవసరపు నిబంధనలు పెడుతుందని వారు విమర్శించారు. మహిళా సాధికారిత కొరవడుతున్న తరుణంలో ప్రతి ఒక్క మహిళ ఐక్యంగా పోరాడాలని పోరాటాల వల్లనే తమ తమ హక్కులను గెలుచుకోవడానికి మార్గం సుఖమయం అవుతుందని వారు తెలిపారు. అక్షర జ్ఞానం ఉన్న ప్రతి ఒక్క మహిళ తనను తాను ఉన్నతంగా మలుచుకుంటూ తన కుటుంబాన్ని సైతం ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ఎంతగానో కృషి చేస్తుందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చా రామారావు అన్నారు. అనంతరం సీనియర్ మహిళ కామ్రేడ్ లు ఆదెమ్మ , కూసుమంచి రాజ్యం ను,చర్ల ప్రభుత్వ పాఠశాల2019-20 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో 10 పాయింట్స్ సాధించడంతోపాటు,2020-22 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ గణిత శాస్త్ర విభాగంలో 1000 కి 952 మార్కులు పొందడంతో పాటు ప్రస్తుతం కొత్తగూడెం సింగరేణి కళాశాలలో బీఎస్సీ మ్యాథ్స్ లో ఇప్పటివరకు జరిగిన ఆరు సెమిస్టర్ ల లో వరుసగా 8.86 ,8.52, 8.96, 8.35, 8.75 శాతం మార్కులతో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న పామారు బాలాజీ తనయురాలు పామారు సంగీత లను ఐద్వ మండల కమిటీ సాలువా కప్పి, జ్ఞాపిక ఇచ్చి ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా జరిగిన ముగ్గులు పోటీ లో ప్రథమ బహుమతి విజయ కాలనీకి చెందిన ఎర్రం సరిత, ద్వితీయ బహుమతి సత్యనారాయణపురం కు చెందిన ఎస్ జ్యోతి, తృతీయ బహుమతి విజయ కాలనీకి చెందిన ఎం విద్య శ్రీ, కుర్చీ ఆట లో మొదటి బహుమతి సత్యనారాయణపురంకు చెందిన ఎస్ గాయత్రి,ద్వితీయ బహుమతి సత్యనారాయణపురం చెందిన తాటి అను సూర్య ,స్పూన్ ఆట లో మొదటి బహుమతి సత్యనారాయణపురం కు చెందిన ఎస్.గాయత్రీ,ద్వితీయ బహుమతి విద్య శ్రీ గెలుపొందినట్లు ఐద్వ ప్రకటించింది. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ఐద్వ మండల కమిటీ జ్ఞాపిక లు ఇవ్వడం జరిగింది. పోటీలకు న్యాయ నిర్ణేతగా ఎర్రం ఉష వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఊడుగుల సరోని, వరదల వరలక్ష్మి, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దొడ్డి హరినాగ వర్మ,పామారు బాలాజీ, గ్రామస్తులు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల గ్రామ పంచాయతీ మహిళా కార్మికులను వారు చేసే కష్టాన్ని గుర్తించి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది అనంతరం పార్టీ కార్యాలయంలో ఉద్యమ నాయకురాలు బీర జయమ్మ మాజీ ఎంపీపీ సోయం కృష్ణవేణి మాజీ సర్పంచులు కుంజ కమల బెండ బోయిన లక్ష్మి వార్డు మెంబర్లు పోలూరు సుజాత కూర సుజాత పార్టీ మండల మహిళా కార్యదర్శి చందుమల్ల వాణి ఉపాధ్యక్షురాలు కుప్పాల సౌజన్య తదితరులను శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా దొడ్డి తాతారావు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అపారమైనది కుటుంబం నుంచి దేశ నిర్మాణం వరకు ప్రతి రంగంలో సత్తా చాటుతున్న మహిళా శక్తికి హృదయపూర్వక వందనం మహిళల రక్షణ సాధికారత పురోగతికి కట్టుబడి సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించేందుకు మనమంతా కలిసి పాటుపడుదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల మాజీ అధ్యక్షులు సోయం రాజారావు బీసీ సెల్ మండల అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు. పార్టీ సీనియర్ పంజా రాజు. కాకి అనిల్. తడికల బుల్లేబ్బాయి. గాదంశెట్టి కిషోర్. సృజన్. కుక్కడపు సాయి. తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం దివ్యాంగులకు ఉపాధి కల్పించండి.

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి8( ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా మల్దకల్ మండల్ పరిధిలోని అమరవాయి గ్రామానికి చెందిన దివ్యాంగుడు పరమేశ్వర ఆచారి, గత కొని సంవత్సరాల నుండి ఆయనకు మధ్యల పేరాలసిస్ ( పక్షవాతం వచ్చింది) అయితే ఈ దివ్యాంగుడికి కుటుంబ పోషణ భారం కావడం వలన ఈయన జీవనోపాధి కోసం ప్రతిరోజు ఒక పెట్రోల్ బంకులో కూలి పని చేస్తూ.. జీవనోపాధి కొనసాగిస్తున్నాడు. అలాగే ఈ పరమేశ్వర చారికి ఇద్దరు కుమారులుకుడా ఉన్నారు. పిల్లల చదువుల కోసం చాలా కష్టపడుతున్నాడు. ఇటువంటి దివ్యాంగుడికి ప్రభుత్వం సత్వరమే జీవనోపాధి, బ్యాంకింగ్ సంబంధించిన లోన్లు, ప్రభుత్వం చూపెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. నేడు ప్రజా గొంతుక వార్త వెలుగు చూసింది.



# విజేతపీజీ కాలేజీలోఅంతర్జాతీయ మహిళా దినోత్సవం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: మిర్యాలగూడ: మార్చి: 08







నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, విజేతపీజీ కాలేజీలో మహిళా దినోత్సవ కార్యక్రమం, బీసీ సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత మరియు చిత్రం ఉమా, ఎస్సీ జిల్లా అధ్యక్షులు,, ఆధ్వర్యంలో జరిగింది, ఈ కార్యక్రమానికి, విశిష్ట అతిథులుగా డాక్టర్ వాసంతి, డాక్టర్ దివ్య రేణుక, శ్రీదేవి లాయర్, కవిత హాస్టల్ వార్డెన్, అరుణ హెడ్మాస్టర్, పూలమ్మ, హాజరయ్యారు, అతిథులుగా బీసీ సంఘం నాయకులు ముజ్జ రామకృష్ణారావు, చేగొండి మురళీ యాదవ్, గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్,కె సురేష్ యాదవ్, రాజ్ కుమార్, ఫయాజ్, మరియు జిల్లా బీసీ అధ్యక్షులు నాయకులు చక్ర హరి రామరాజు, సత్యనారాయణ శంకర్ ముదిరాజ్, విష్ణుమూర్తితదితరులు హాజరయ్యారు

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాలకూరల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు అభినందన ఉత్సవం నిర్వహించడం జరిగినది.అదేవిధంగా మహిళా ఆరోగ్యపైన సదస్సు నిర్వహించిన.కార్యక్రమం ముఖ్య అతిథి ప్రముఖ వైద్యురాలు డాక్టర్ శ్వేతా ప్రియాంక మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం పైన దేశ సుసంపన్నత ఆధారపడి ఉంది.కావున మహిళలు తమ ఆరోగ్యము యెడల శ్రద్ధ వహించాలని తెలిపారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చౌటుప్పల పారిశుద్ధ్య కార్మికులకు చీరలు అందజేసి అభినందన సన్మానము నిర్వహించడం జరిగింది.కార్యక్రమానికి పాలకుర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ చైర్మన్ మురళి గౌడ్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా పట్టభద్రుల సంఘం అధ్యక్షులు బడుగు శ్రీరాములు చౌటుప్పల మండల ప్రజా పరిషత్ పూర్వ ఉపాధ్యక్షులు బొంగు జంగయ్య గౌడ్ చట్టం జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ మార్చి 8/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





ఈ రోజున మహిళలు సాధించిన విజయాలను గుర్తించడం, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం, మహిళల హక్కుల గురించి అవగాహన కల్పించడం, మహిళా సాధికారతను ప్రోత్సహించడం .ఈ దినోత్సవాన్ని మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా చుంచుపల్లి మండలం ధన్బాద్ గ్రామపంచాయతీలో ని సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో యందు మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ మహిళా ఉపాధ్యాయులను అభినందించారు వారు మాట్లాడుతూ మహిళలను గౌరవించటం అది వారికి గుర్తింపు నిస్తోంది.ఈ రోజున మహిళలు విద్య, వైద్యం, రాజకీయాలు, సాంకేతికత, క్రీడలు, కళలు, సాహిత్యం వంటి వివిధ రంగాలలో సాధించిన విజయాలు.ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ మరియు ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి ,ఉపాధ్యాయ లు పాల్గొన్నారు.

# మానవ జాతి వెలుగు రేఖలు మహిళలే.

ప్రతి ఇంట్లో ప్రతి మహిళ చేస్తున్న శ్రమను గుర్తించి ఆమెను గౌరవించడమే మానవ ధర్మం.
మహిళలు ఆకాశంలో సగం అవనిలో సగం.స్త్రీ లేకపోతే ఈ సృష్టి లేదు. మానవ మనుగడకు స్త్రీయే మూలదారం.
మాజీ ఎంపీపీ అనసూయ, డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి. కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):





వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ని రైతువేదిక ప్రాంగణంలో రాంరెడ్డి పల్లి ఉపాధ్యాయురాలు అనురాధ, రాంనగర్ ఉపాధ్యాయురాలు రజిని, తిరుమలాపూర్ ఉపాధ్యాయురాలు రోజా ఆధ్వర్యంలో మండలంలోని వివిధ రంగాలలో పని చేస్తున్న మహిళ మూర్తులను ఏకం చేసి అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దోమ మాజీ ఎంపీపీ అనసూయ,డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,సొసైటీ చైర్మన్ మొగులయ్య, మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ జాతి వెలుగు రేఖలు మహిళలేనని సమాజంలో వారికీ ప్రత్యేక స్థానం కలిపించాలని అన్నారు.ప్రతి ఇంట్లో ప్రతి మహిళ చేస్తున్న శ్రమను గుర్తించి ఆమెను గౌరవించడమే మన బాధ్యత అన్నారు.మహిళను గౌరవించడమనేది ప్రతి ఇంటి నుండే మొదలు కావాలని సూచించారు.అది సమాజం అంతటికీ వర్తింప చేస్తూ విశ్వ వ్యాప్తం చేయాలన్నారు.ఇంటింటా మహిళా దినోత్సవాన్ని జరుపుకొని ఇంట్లో వున్న పిల్లలకు గృహం నుండే మహిళల పట్ల గౌరవ భావాన్ని ఏర్పరిచి బాధ్యతాయుత పౌర సమాజాన్ని నిర్మించడానికి కృషి చేయాలన్నారు.మహిళలు ఆకాశంలో సగం అవనిలో సగం అని అన్నారు.అన్నింట్లో సగం ఐనా మహిళలకు విద్య ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాలతో పాటు చట్టసభల్లో కూడా 50 శాతం అవకాశాలు కల్పించినప్పుడే మహిళలకు సరైన న్యాయం జరుగుతుందన్నారు.మహిళలకు చట్టసభల్లో సగం వాటా కల్పించ కుండా పాలకులు భయపడుతూ కుట్రలు,కుతంత్రాలతో మహిళలను అణచివేస్తూ,మహిళల స్వేచ్ఛ స్వాతంత్రాలు,అభివృద్ధి, సాధికారిత అంటూ మహిళలను అన్ని విధాలుగా మోసం చేస్తూ మాయమాటలతో పాలన చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని పేర్కొన్నారు.తర్వాత మహిళలకు మెమంటోలు ఇచ్చి సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సత్యమ్మ,కేజీబీవీ ప్రత్యేక అధికారి దేవికిషన్,మాజీ ఎంపీటీసీ ఆనందం,మార్కెట్ డైరెక్టర్ గణపురం భరత్ కుమార్ రెడ్డి,వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళ మాతృమూర్తులు, బండవేలికిచర్ల ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు,కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక మహిళ సంఘాలు,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుని కుటుంబానికి భరోసా కల్పించిన వాల్దాస్ మల్లేష్ గౌడ్.



కార్యకర్తలకు, నాయకులకు ఆపద వస్తే తప్పకుండా ఆదుకుంటా.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 8:

మెదక్ జిల్లా.శివంపేట మండలం, ఉసిరిక పల్లి తాండ బిజెపి బూత్ అధ్యక్షులు రాజు గారి నివసిస్తున్నటువంటి ఇల్లు ని భూముల గొడవల వల్ల పూర్తిగా గ్రామం నుండి వెళ్ళగొట్టాలని కొందరు కక్ష గడ్డి వారు నివసిస్తున్నటువంటి ఇల్లును తలగబెట్టడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ అక్కడికి వెళ్లి వారి యొక్క సమస్యలేంటో తెలుసుకొని దీనికి కారకులైన వారిని వెంటనే శిక్షించాలని మరియు నష్టపోయినటువంటి వారికి న్యాయం చెయ్యాలని అధికారులకు చెప్పడం జరిగింది. అదేవిధంగా తన వంతు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పెద్దపులి రవి బిజెపి నాయకులు కొండల రావు,బిక్షపతి , వినోద్ , భాస్కర్, అంజి , బిజెపి నాయకులు ఉన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా చౌటుప్పల్ పట్టణంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పనా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించి అనంతరం గాంధీ పార్కులో ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళలు ప్రజా ప్రతినిధులుగా గెలుపొందిన వారిని వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలను సన్మానించారు.ఈ సమావేశం అనంతరం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికి మహిళలకు ఎలాంటి పథకాలు అమలు చేయలేదు పైగా ఈ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలపై అత్యాచారాలు హత్యలు, మితిమీరినవి కాంగ్రెస్ 6 గ్యారంటీలు 420 హామీలతో మహిళలని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేక పోయింది.కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మహిళలు తగిన బుద్ధి చెప్పాలని నాయకులను నిలదీయాలని ఈ మహిళా దినోత్సవ సందర్భంగా తెలియజేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లేకార్డులతో గాంధీ పార్క్ నుండి తంగడిపెల్లి రోడ్డు చౌరస్తా వరకు అటు నుండి బస్ స్టేషన్ రోడ్డు మీదుగా చాకలి ఐలమ్మ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన బుద్ధి రావాలని కోరనైనది.మహిళా దినోత్సవ కార్యక్రమ ర్యాలీలో రమణగోని దీపిక తడక సురేఖ నూనె మాధవి పోలోజు గాయత్రి రేవెల్లి స్వప్న గోశిక నీరజ ఊడుగు విజయలక్ష్మి ముత్యాల పుష్ప ఓనం జయశ్రీ పిల్ల అంజమ్మ ఊదరి శారద వర్మ నాగరాణి అమృతం కృష్ణవేణి ఫర్నిగాయత్రి బొడిగ పద్మ బొడ్డు రేణుక కూడుగు మహేశ్వరి పల్చం ఇందిరా నల్లంకి జ్యోతి కాట్రోతు లక్ష్మి పి జ్యోతి ఎన్ సరిత గోషిక లావణ్య పర్నే రాని ఇటకాల విజయ బంగారు సంతోష బాదరాజు లక్ష్మి కురుమిద్ద నవ్య వీరమల్ల ధనలక్ష్మి మాధగోని వజ్రమ్మ తదితర మహిళా మణులు పాల్గొన్నారు.



# ఉప్పల్ డిపో మేనేజర్ కలిసిన అంబేద్కర్ నగర్ కాలనీ అధ్యక్షులు ఊరటి.మహేష్

మేడిపల్లి మండలం8 మార్చి 2025





మేడిపల్లి న్యూస్ టుడే,( ప్రజా గొంతు ప్రతినిధి )మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ అధ్యక్షులు ఊరటి మహేష్ ఆధ్వర్యంలో ఉప్పల్ డిపో మేనేజర్ శ్రీనివాస్ కలిసి ఇంద్ర నగర్ వచ్చే బస్సులన్నీ కూడా అంబేద్కర్ నగర్ బస్టాండ్ వరకు బస్ సర్వీసులు పొడిగించాలని గతంలోనే కలిసి విన్నవించడం జరిగినది. దానికిగాను ఉప్పల్ డిపో మేనేజర్ శ్రీనివాస్ సానుకూలంగా స్పందించి తప్పకుండా ఇంద్రనగర్ వచ్చే బస్ సర్వీస్ లన్ని కూడా అంబేద్కర్ నగర్ వరకు పొడిగిస్తామని హామీ ఇవ్వడం జరిగినది . కానీ కొన్ని అనివార్య కారణాలవల్ల బస్సులు అంబేద్కర్ నగర్ బస్ స్టాండ్ వరకు పొడిగించలేకపోయారు. మరల ఈరోజు కలిసిన తర్వాత డిపో మేనేజర్ శ్రీనివాస్ తప్పకుండా ఇంద్రనగర్ వచ్చే బస్సులన్నీ అంబేద్కర్ నగర్ వరకు వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకొని వెంటనే వచ్చే విధంగా సర్వీసులు పొడిగిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అంబేద్కర్ నగర్ కాలనీ అధ్యక్షులు ఊరటి మహేష్ మాట్లాడుతూ ఈ సదవకాశాన్ని జ్యోతి నగర్, మల్లయ్య నగర్, వాసవి నగర్, రాజీవ్ నగర్, దేవేందర్ నగర్ ఫేస్ 2,అంబేద్కర్ నగర్ ఫేస్2, అంబేద్కర్ నగర్ ఫేస్ 3, సీతారాం నగర్ కాలనీ ,గౌతమ్ నగర్ కాలనీ, పాత కాలనీ బస్సు సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఊరటి మహేష్ మాట్లాడుతూ బస్సు వచ్చేటప్పుడు పోయేటప్పుడు ఇబ్బంది లేకుండా కార్లు బైకులు ఒక సైడ్ కు పెట్టాలని అలాగే శనివారం మార్కెట్ సజావుగా సాగడానికి బైకులు కార్లు ఒక సైడ్ కి పెట్టి అందరికీ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ శ్రీనివాస్ గారిని శాలువాతో సన్మానించడం జరిగింది. మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆర్ఐ రోహిణి మేడం ను ప్రత్యేకంగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని కూడా శాలువా తో సన్మానించడం జరిగినది. ఇంకా ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ కాలనీ జనరల్ సెక్రటరీ %ంఎ% రహీం, కోశాధికారి ఓరుగంటివేణుగోపాల్ ,బుద్ధ నాయక్ ,నాగయ్య పల్లి మహేష్ ,ఓరుగంటి భాస్కర్ తాడూరి శివకుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది



# రైతన్న అరి (వరి )గోస

నీళ్లు లేక ఎండుతున్న పచ్చని పొలాలు పశువులను పచ్చని పొలాలలో మేపుతున్నారు ఇంకొందరు రైతులు. గొర్లకు మేకలకు. మేతకు అమ్ముతున్నారు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని రైతుల డిమాండ్. రామారెడ్డి ప్రజాగొంతుక ప్రతినిధి. కరుణాకర్.

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం. మద్దికుంట గ్రామం సాకాలి రాజయ్య గత నలభై సంవత్సరాలనుండి వ్యవసాయం చేస్తున్నాడు. ఈ సారి యాసంగిలో వరి పంట సాగుచేసినాడు. ఆయన కు బుద్ధి తెలిసి ఇప్పటి వరకు ఎన్నడు ఎండి పోలేదు అని. బోరున విలపించారు. అయ్య ముఖ్యమంత్రి సార్ మా బాధ అర్థం చేసుకొని నష్ట పరిహారం చెల్లించాలిని మీకు వేడుకుంటున్నా.

# త్రివేణిలో మహిళా దినోత్సవం

ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం




మహిళా దినోత్సవం సందర్భంగా త్రివేణి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ యలమూడి కావ్య చంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆవిడ మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థులు సినిమాలకు టీవీలకు సోషల్ మీడియాలో వచ్చే అనేక రకాల అంశాలకు ఆకర్షితులవుతున్నారని అలాంటి ఆకర్షణ వల్ల జీవితంలో చాలా నష్టపోవడం జరుగుతుందని అలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఆ సినిమాల్లోనూ లేదా సీరియల్స్ లోను ఇన్స్టాగ్రామ్ ఫేస్బుక్ లోను వచ్చే అంశాలు ఏవి కూడా నిజాలు కావని అవి నిత్యజీవితంలో ఆచరణకు చాలా దూరంగా ఉంటాయని వాటిపట్ల ఆకర్షితులై విద్యార్థినీ, విద్యార్థులు జీవితాల్ని ఇబ్బందులకు గురి చేసుకోకూడదని సూచించారు.అంతేకాకుండా విద్యాభ్యాసం చేస్తున్న సమయంలో ఏదైతే ఒక విషయాన్ని నేర్చుకుంటున్నాము ఆ విషయాన్ని మరల మరల కనక మననం చేసుకుంటే అది ఎప్పటికీ గుర్తుంటుందని అలా ప్రతి సబ్జెక్టు మీద మంచి పట్టు సాధించవచ్చని సూచించారు అంతేకాకుండా విద్యార్థిని విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల యొక్క ఆశలను తీర్చాల్సిన బాధ్యతుందని శ్రమ ఎప్పుడూ విజయాన్ని అందిస్తుందని కాబట్టి లక్ష్యాన్ని సాధించేంతవరకు మనం విశ్రమించకూడదని అనుకున్న లక్ష్యాన్ని సాధించడం కోసం కష్టాలను భరించేటువంటి శక్తిని మానసికంగా పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లప్పుడూ సమాజంలో ఉండే అన్ని అంశాలు పట్ల జాగరుకులై ఉండి వారు వారి విద్య అంశాలను పరిగణనలోకి తీసుకుని అందులో మంచి పట్టు సాధించవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసిన మారిశెట్టి విజయదుర్గ!!

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి లోని కర్నాటి క్రిష్ణయ్య నగర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మారిశెట్టి విజయదుర్గ. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను విస్మరించిందని అన్నారు. ఇంకా ఈకార్యక్రమంలో ఎచ్చెర్ల శారద, గుడిమెట్ల నాగమణి, బడుగు రాజేశ్వరి, అంబటి సుప్రియ,గుగులోతు రోజా,గండారపు రామారావు, గుడిమెట్ల శ్రీనివాసరావు, బడుగు మాధవరావు,గుగులోతు స్వామి నాయక్, రేపాకుల సైదులు తదితరులు పాల్గొన్నారు.




# మెప్మా ఆర్పీల ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ఆర్పీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు అన్నెపర్తి రాణి

ప్రజా గొంతుక న్యూస్,(మార్చి8) సూర్యాపేట :

పురుషులతోపాటు మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆర్పీల సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు అన్నెపర్తి రాణి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మెప్మా, ఆర్పీల ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. టిఎంసీ,శ్వేత మెప్మా ఆర్పి లు గా పనిచేస్తున్న మహిళలను ప్రతి ఒక్కరిని ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల పట్ల చిన్న చూపు లేకుండా వివక్షత లేని సమాజం ఉండాలని మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా మహిళలు చైతన్యమై పోరాడాలని పిలుపునిచ్చారు. సమాజంలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని ప్రస్తుతం అన్ని రంగాల్లో రాణించడం సంతోషకరమైన విషయం అని తెలిపారు. కార్యక్రమంలో టిఎంసి శ్వేత, రోజా, వకులా ఉమా , ఆర్పీలు కార్యదర్శి కోల మంగ, మంత్రాల పద్మ, , బిబీ, కప్పల పద్మ, బంటు ఎల్లమ్మ, గోనె విజయమ్మ, పలస విజయ,రహేన, నూకల విజయ, పాపమ్మ, సరిత, సువర్ణ నాగమణి తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో

# భక్తుల కోలాహలం.

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 8 ( ప్రజా గొంతుక): గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించుకున్నారు. దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో దేవాలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సేవలందించారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఈవో పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రమేష్ చారి, రవి, వాల్మీకి పూజారులు, భక్తులు పద్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దుండగులను శిక్షించాలి.



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండ కేంద్రంలో జిల్లా ఎమ్మార్పియస్ నాయకులు,మండల మాజీ అధ్యక్షులు నాగని వెంకట్ రాములు మాదిగ పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు.ఉమ్మడి కరీంనగర్ జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నాగునుర్ గ్రామంలో శుక్రవారం నాడు కొందరు గుర్తుతెలియని దుండగులు భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేయడం సిగ్గుచేటని హెచ్చరించారు.భారతదేశంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మీదనే వ్యవస్థ నడుస్తున్నదని సూచించారు.ప్రపంచ మేధావి ఐనా అంబేద్కర్ విగ్రహం మీద చెప్పుల దండ వేయడం రాజ్యాంగానికే తలమాణికం అన్నారు.ఇలాంటి దుచ్చార్యాలకు పాల్పడుతున్న దుండగులను పట్టుకొని కఠినమైన శిక్ష విధించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినారు.ఇంతటి ఘాతక చర్యలు చేసిన దేశద్రోహులను పట్టుకొని శిక్షించే వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళిత,ప్రజా సంఘాలు పోరాటం చేయాలని సూచించారు.

# గుమ్మడి వెన్నెలకు శుభాకాంక్షలు తెలిపిన బండారి గంగాధర్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 8 :



తెలంగాణ రాష్ట్ర సంస్కృతిక సారథి చైర్పర్సన్ డాక్టర్ గుమ్మడి వెన్నెలగారిని కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ప్రజా సంఘ సేవ సేవా రత్న గ్రహీత బండారి గంగాధర్ మరియు మాలల హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మల మైసయ్య అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి మహిళా దినోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలి.సమాజంలో సమాన అవకాశాలు పొందాలి.అన్ని రంగాల్లో పోటీగా నిలవాలని అన్నారు.ఆకాశంలో సగం.అవకాశాల్లో సగమంటూ మహిళలు తమ శక్తి సామర్థ్యాలతో అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా దూసుకుపోతూ సంపూర్ణ మహిళా సాధికారిత దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు.శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉండాలని మహిళలతో చౌటుప్పల పట్టణ కేంద్రంలోని మద్యపానం నిషేధించాలని ప్రతిజ్ఞ చేపించారు.మున్సిపల్ మహిళా కార్మికులను శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా మహిళలందరికీ మరొకసారి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.




# కామ్రేడ్ పొట్ట సోమలింగం మూడవ వర్ధంతి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు చిన్నకోదూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో అమరజీవి కామ్రేడ్ పొట్ట సోమలింగం మూడవ వర్ధంతి చెరుకు అడవియ్య అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడుతూ చిన్ననాటి నుండి యువజన ఉద్యమాలలో చెప్పుగా పాల్గొని అంచలంచలుగా ఎదిగి పార్టీ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులుగా పనిచేసి అనారోగ్యంతో మా నుండి దూరమై మూడు సంవత్సరాలు గడుస్తున్న ఆయన చేసిన పనులు ఆయన చేసిన పార్టీ సేవా కార్యక్రమాలకు ఇప్పటికీ గుర్తుకు ఉండి ఉద్యమాలకు ఊపిరిస్తున్నాయి.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు శాఖ కార్యదర్శి చింతల సుదర్శన్ మండల కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్ చెరుకు లక్ష్మమ్మ మహిళా నాయకురాలు రాపోతు పద్మ ఘర్ష భద్రమ్మ గడగొట్టి జంగయ్య తూర్పునూరి జంగయ్య చెరుకు రమేష్ ఎస్.కె ఇబ్రహీం ఎండి సోయల్ ఎలక రాజు సుధాకర్ చింతల మధుసూదన్ అవనగంటి యాదయ్య ఎస్కే రహీం జింకల రమేష్ తిగుల బిక్షపతి చీమకండ్ల శ్రీరాములు ఎలక రాజు బాలు ఆవనగంటి యాదయ్య ఎలక రాజు నరసింహా గర్ధ బుచ్చయ్య మస్కు నరసింహా తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి కరుణాకర్



సందర్భంగా దివ్యాంగురాలైన అంజమ్మ గార్కి సన్మానం చేశారు ఈసందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు చిప్ప దుర్గాప్రసాద్ మాట్లాడుతూ అంజమ్మ గారు రోజు కూరగాయల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్న విషయం అందరికి స్ఫూర్తి...ఈనాటి ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి ద్వారా కోటి మంది మహిళలకు ఉపాధి కల్పనలో భాగంగా 5% మహిళా దివ్యాంగులు 5 లక్షల మందికి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు మహిళా దివ్యాంగుల కోసం ప్రత్యేక కమీషన్ ఏర్పాటు చేయాలని అన్నారు..ఈకార్యక్రమంలో సబ్ కమిటీ చైర్మన్ పంగ ఈశ్వర్ వైస్ చైర్మన్ నితీష్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు గాడి నర్సింలు పాల్గొన్నారు....మీజిచిప్ప దుర్గాప్రసాద్విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితివ్యవస్థాపక అధ్యక్షులు

# సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ మార్చి 8 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియాలోని సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఆర్.సి.ఓ.ఏ క్లబ్, రుద్రంపూర్ నందు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు మరియు శ్రీమతి మెరుగు విద్యా చందన, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) %ు% డి ఆర్ డి ఏ భద్రాద్రి కొత్తగూడెం హాజరు కావడం జరిగింది. విశిష్ట అతిథులుగా శ్రీమతి శాంతపురి సుజాత, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, భద్రాచలం మరియు శ్రీమతి డాక్టర్ సాగరిక కట్ట అబ్స్ట్రెట్రిషియన్ %ు% గైనకాలజీ అండ్ లాప్రోస్కోపీ సర్జన్ మాతా శిశు హాస్పిటల్ కొత్తగూడెం హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమమునకు కన్వీనర్ గా కొత్తగూడెం ఏరియా ఇంచార్జ్ సింగరేణి సేవా అధ్యక్షురాలు జి.పద్మజా కోటిరెడ్డి వ్యవహరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయిలకు చేరాలని, ప్రతి ఒక్క మహిళ ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని, కష్టపడి చదివి ఉన్నత స్థాయిలను చేరుకోవాలని అన్నారు. ఉద్యోగాలలో పురుషులకు సమానంగా మహిళలు పోటీ పడుతున్నారని అన్నారు. ఇప్పటికే మహిళలను చైతన్యం వచ్చిందని, మునుముందు కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. అలాగే ఎక్కడైతే మహిళలు గౌరవింపబడతారో అక్కడే సుఖసంతోషాలు వర్ధిల్లుతాయని అన్నారు. ఈ సంవత్సరమునకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని "యాక్షన్‌ను వేగవంతం చేయండి" అనే థీమ్‌తో జరుపుకుంటున్నారు. ఈ థీమ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే, మహిళల పురోగతిని వేగవంతం చేయడానికి ప్రపంచవ్యాప్తంగా వ్యూహాలు, వనరులు మరియు కార్యకలాపాలను గుర్తించి, వాటి అమలుకు మద్దతు ఇవ్వడం. మహిళలు సమాజంలో అన్ని రంగాలలో సమాన అవకాశాలు పొందాలి, వారి హక్కులను కాపాడాలి. ఈ లక్ష్యాన్ని సాధించడానికి, మహిళల అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలి.నేటి ఆధునిక యుగంలో సాంకేతికత అన్ని రంగాలలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ నేపథ్యంలో, మహిళలు సాంకేతిక రంగంలో రాణించడం, సమాన అవకాశాలు పొందడం, డిజిటల్ ప్రపంచంలో సురక్షితంగా ఉండటం వంటి అంశాలపై అవగాహన కల్పించడం ఈ థీమ్ యొక్క ముఖ్య ఉద్దేశం.మహిళ తన యొక్క జీవితాన్ని కూతురుగా, భార్యగా తల్లిగా మరియు మంచి బంధువుగా సమాజంలో తన ధర్మాన్ని నెరవేర్చి కుటుంబా నికి నిర్విరామంగా కృషి చేస్తుందని ఈ సందర్భంగా మహిళలకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉత్తమ మహిళలుగా శ్రీమతి మెరుగు విద్యా చందన, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) %ు% డి ఆర్ డి ఏ భద్రాద్రి కొత్తగూడెం మరియు శ్రీమతి శాంతపురి సుజాత, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, భద్రాచలం మరియు శ్రీమతి డాక్టర్ సాగరిక కట్ట అబ్స్ట్రెట్రిషియన్ %ు% గైనకాలజీ అండ్ లాప్రోస్కోపీ సర్జన్ ) మాతా శిశు హాస్పిటల్, కొత్తగూడెం గార్లను సన్మానించడం జరిగింది.అనంతరం సింగరేణి సేవా సమితి కొత్తగూడెం ఏరియా వారిచే సాంస్కృతిక కార్యక్రమాలతో ఈ కార్యక్రమానికి విచ్చేసిన వీక్షకులను అలరించడం జరిగింది. ఆ తదుపరి అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అలాగే సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న వారికి ప్రోత్సాహ బహుమతులను అందించడం జరిగింది.అలాగే ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని మైన్ నందు అండర్ గ్రౌండ్ లో వివిధ హోదాలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా వీసం కృష్ణవేణి, అంబటి మౌనిక, మైనింగ్ గ్రాడ్యుయేట్ ట్రైనీ లు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం తో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే.గట్టయ్య, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఏ.ఉపేందర్ బాబు, సింగరేణి సేవా ఇంచార్జ్ అధ్యక్షురాలు జి.పద్మాజా కోటిరెడ్డి, జీకే ఓ సి ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ రమేష్, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, ఉషశ్రీ ప్రహ్లాద్, షాముండేశ్వరి నరసింహారావు, విజయ సోమశేఖర్, సీనియర్ పిఓలు మజ్జి మురళి, జి. సంఘమిత్ర, సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ సిహెచ్ సాగర్, సేవా సెక్రటరీ వై.అనిత, ఫాతిమా రజాక్, జే. నాగమణి గట్టయ్య, షకీల్, దారా కావ్య వెల్ఫేర్ ఆఫీసర్ ట్రైనీలు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఉత్సాహభరిత వేడుకలు

సమాజంలో లింగ సమానత్వం కోసం ఒకటై పోరాడాలి: ప్రముఖులు

కమ్యూనిటీ స్థాయిలో బాలల సంరక్షణపై అవగాహన పెంచాలి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి/ప్రజా గొంతుక :–అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆశ్రిత రెయిన్ బో హోమ్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ బేస్డ్ కేర్ ప్రోగ్రాం లోని తల్లిదండ్రులు, కమ్యూనిటీ పిల్లలు, ప్రముఖులు పాల్గొని ఉత్సాహభరితంగా వేడుకలు జరుపుకున్నారు. జూ పార్క్ సందర్శన తర్వాత, ఆడి పాడి పార్క్ లో సాంస్కృతిక కార్యక్రమాలు మరియు చర్చా సమావేశాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో స్త్రీ శక్తి, హక్కుల సాధన, లింగ సమానత్వం, కమ్యూనిటీ స్థాయిలో బాలల సంరక్షణ (సి.సి.పి.సి) వంటి ముఖ్యమైన అంశాలపై



చర్చలు జరిగాయి. బస్తీ పెద్దలు ఉత్తరయ్య మాట్లాడుతూ, "స్త్రీ సాధికారత మన అందరి బాధ్యత. సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళా హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి" అని పేర్కొన్నారు. ఆశ్రిత రెయిన్ బో హోమ్ డైరెక్టర్ నాగ రాజా మాట్లాడుతూ, "స్త్రీలపై హింసకు వ్యతిరేకంగా సమాజమంతా కలిసికట్టుగా పోరాడాలి" అ పిలుపునిచ్చారు. హైదరాబాద్ సిటీ డెస్క్ మేనేజర్ క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, "సమాజ పురోగతికి సమాన హక్కులే పునాది. ఈ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, మహిళా హక్కుల సాధనకు, లింగ సమానత్వం కోసం, దోపిడీ, అసమానతల నుంచి విముక్తి కోసం ఒకటై పోరాడుదాం" అని ప్రజలకు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కలెక్టివ్ సభ్యులు కృష్ణవేణి, స్వాతి, మీనాక్షి, రంగవేణి, సౌజన్య, కమ్యూనిటీ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ (సి.సి.పి.సి) సభ్యులు యాదమ్మ, చెన్నమ్మ, ఉత్తరయ్య, నారాయణ స్వామి, బస్తీవాసులు, పర్వతాలు, కబీర్, శివమ్మా, అనిత, నగ్మా పర్వీన్ పాల్గొన్నారు. ఆశ్రిత రెయిన్ బో హోమ్ ప్రతినిధులు మాట్లాడుతూ… "సమాన హక్కులు అందరికీ అందే విధంగా కృషి చేయాలి. కమ్యూనిటీ స్థాయిలో బాలల హక్కులు, బాలికల విద్య మరియు రక్షణపై మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది" అని సూచించారు.

## ఏసీపి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు.



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్ఏసిపి కార్యాలయంలో శనివారం ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ పోలీసులు కేక్ కట్ చేశారు. హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి సబ్ డివిజన్ పరిధిలోని మహిళా పోలీసులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా ప్రతి రంగంలో ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు. స్త్రీలు ఎక్కడ గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువుంటారనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి మనిషి జీవితం ఒక తల్లి గర్భం నుంచే మొదలవుతుందని, స్త్రీలలో తల్లిని చూడాలన్నారు. కఠినమైన పోలీస్ ఉద్యోగంలో కూడా మహిళలు చాలా బాగా రాణిస్తున్నారని అన్నారు. మహిళ రక్షణ కోసం ప్రభుత్వం అనేక చట్టాలు చేసిందని, వారికి అన్యాయం జరిగితే మహిళా చట్టాలను ఉపయోగించుకోవాలని అన్నారు. అంతర్జాతీయ పోటీలలో కూడా మహిళలు తమ సత్తా చాటుతూ భారతదేశానికి ఎన్నో పథకాలు తీసుకువచ్చి దేశ గౌరవాన్ని మరింత పెంచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సిఐ తిరుమల్ గౌడ్, జమ్మికుంట సిఐ లు వరగంటి రవి, కిషోర్లతోపాటు సబ్ డివిజన్ పరిధిలోని మహిళా పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేద్దాం

ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘనపూర్/ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:తేదీ 18-3- 2025 రోజున పద్మశ్రీ అవార్డు గ్రహీత మరో అభినవ అంబేద్కర్ మందకృష్ణ మాదిగ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయుటలో భాగంగా ఈరోజు ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాలులో బొడ్డు శాంతి సాగర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించడంజరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగ బొడ్డు దయాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు, మారపాక రవి ఎక్స్ జెడ్పిటిసి, స్టాండింగ్ కమిటీ చైర్మన్ జనగాం, గుర్రం యాదగిరి ఎక్స్ ఎంపీపీ, చాడ కుమార్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,రాజారపు యాదగిరి ఎక్స్ ఎం పి పి, గాదెపాక అయోధ్య ఎక్స్ ఎంపీపీ, కనకం రమేష్ టిపిసిసి రియల్ స్టేట్ కన్వీనర్, పాల్గొని మాట్లాడుతూ ఘనపూర్ నియోజకవర్గంలో ఉండు మాదిగ ప్రజా ప్రతినిధులు, మాదిగ పత్రిక విలేకరులు,మాదిగ నాయకులు, కృష్ణ మాదిగ అభిమానులు ప్రతి ఒక్కరు సన్మాన కార్యక్రమానికి హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బొడ్డు ప్రభుదాస్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, గంగారపు శ్రీనివాస్ మాదిగ.ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి హనుమకొండ జిల్లా,బైరపాక ప్రభాకర్ టిడిపి నియోజకవర్గ నాయకులు,మాచర్ల రవి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు,పుట్ట నవీన్. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,మంద ఆరోగ్యం మాజీ సర్పంచ్, గుర్రం శీను టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కమలేష్ బి ఆర్ ఎస్ యూత్ నాయకులు,గాజుల సది కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, బైరపాక బాలస్వామి కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు,బొడ్డు రమణాకర్. బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ నాయకులు,బొడ్డు ప్రభుదేవ్, బొడ్డు విప్లవ్ కుమార్, బొడ్డు వంశీ,కొట్టే శంకర్. మండల నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం.

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 8 ( ప్రజా గొంతుక): గద్వాల





జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్నిపురస్కరించుకొనినేడు కాకతీయ పాఠశాలలో ఎంతో అంగరంగ వైభవంగా ఆటపాటలతో నృత్యాలతో కేక్ కటింగ్ లతో ఎంతో ఆహ్లాద భరితంగా పండుగ వాతావరణంతో మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. మహిళలు అన్ని రంగాల్లో వారి ప్రాధాన్యతను చూపిస్తున్నారు ఇదే విధంగా ప్రతి ఒక్క మహిళ అన్నింటిలో రాణించాలి అని పాఠశాల డైరెక్టర్ సువర్ణ జోషి మరియుప్రియాంకమహిళమనులకు సందేశాన్ని ఇవ్వడం జరిగింది. ఈ క్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సీమ జేమ్స్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి ప్రతి ఒక్క మహిళలో తనకంటూ నిగుడు క్రితమైన సృజనాత్మకతను వెలికి తీసేలా తమ ఉనికిని చాటుకొనేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.నేటి మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పాఠశాల మహిళలు హర్షం వ్యక్తం చేశారు.ఆటలలో గెలిచిన మహిళా మణులకు పాఠశాల డైరెక్టర్లు సువర్ణ జోషి మరియు ప్రియాంక కురువ బహుమతుల ప్రధానం చేశారు.



# సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# ఘనంగా మహిళా దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మండల పరిధిలోని పంతంగి గ్రామం అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కరించుకొని గ్రామంలోని మహిళలకు సహస్ర ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ హోమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చినుకని శివప్రసాద్ శాలువలతో సత్కరించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుడాలని తెలిపారు.వాళ్లకి అనునిత్యం సహస్ర ఫౌండేషన్ అందుబాటులో ఉంటునందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సహస్ర ఫౌండేషన్ అధ్యక్షులు చినుకని యువరాజు,రిటైర్డ్ ఉపాధ్యాయులు బాతరాజు ఆగయ్య గ్రామ మహిళలు పాల్గొన్నారు.



# మద్దికుంట లో ఘనంగా మహిళా దినోత్సవం

## జరిపించిన పంచాయతీ కార్యదర్శి. నరేష్.

రామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.కామారెడ్డి జిల్లా. రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామం లో పంచాయతీ కార్యదర్శి. నరేష్ ఘనంగా నిర్వహించారు. కార్యదర్శి. మాట్లాడతూ. ఒక మహిళా. తల్లీ గా. చెల్లిగా. అక్కగా. అమ్మ గా భార్యగా. ఎన్నో రూపల్లో మగాడికి. సమాజానికి ఎంతో సేవ చేస్తున్నది మహిళా దినోత్సవం సందర్బంగా మీ అందరికి సన్మానం చేసే భాగ్యం కలగడం నాకు ఎంతో సంతోషం ఎస్తున్నది అన్నారు.



# అంత్యక్రియలకు ఆర్థిక సాయం

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యత్వం ఉన్నందుకు 9000 వేలు సాయం

డీసీసీబీ డైరెక్టర్,సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం తిరుమలాపూర్ పరిధిలని లాల్ సింగ్ తండాకు చెందిన పాత్లావత్ రాములు నాయక్ అనారోగ్యంతో మరణించారు.ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న డీసీసీబీ డైరెక్టర్,సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య స్వయంగా వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియలకు 9000 వేలు ఆర్థిక సాయంగా అందించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ మృతుడు పాత్లావత్ రాములు నాయక్ వ్యవసాయ కోపరేటివ్ బ్యాంకులో ఖాతా ఉండటం చేత వారి కుటుంబ సభ్యుకు తక్షణ సాయంగా అంత్యక్రియలకు 9,000 రూపాయలు అందించడం జరిగిందని ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ఇ. కొండయ్య,గురువు,రమేష్,లాల్ సింగ్ తాండ నాయకులు,తదితరులు ఉన్నారు.

# సిద్ధార్థ హై స్కూల్ లో ఘనంగా

# మహిళా దినోత్సవ వేడుకలు.



వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ), 08 మార్చి 2025. చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు కేకులు కట్ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మహిళల యొక్క గొప్పతనం సమాజంలో మహిళల పాత్రను వివరించారు. కార్యక్రమంలో జున్నుతుల కవిత. కుండే రోజా బొజ్జ స్వప్న. నామాల సృజన. గీత,పతకమూరి శైలజ. ముదురు పద్మ ,రమాదేవి, రాస మల్ల రజిత ,దొంతి స్రవంతి. శిరీష, పి. కవిత గౌతమి.కవిత .లావణ్య రోజా. లక్క శ్రావణి మౌనిక. తదితరులు పాల్గొన్నారు.

## 10 మార్చి 2025 కోనాపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి

# 11 వార్షిక కళ్యాణ మహోత్సవం




వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 08 మార్చి 2025.వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలోని స్వయంభుగా వెలసిన బాల ఉగ్ర నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవానికి పలు గ్రామాల ప్రజలను ఆహ్వానించారు శ్రీ లక్ష్మీనరసింహస్వామి 11వ వార్షిక కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ తెలిపింది.జాతరలో భాగంగా 10 మార్చి 2025 సోమవారం రోజున రాత్రి 8 గంటలకు కళ్యానోత్సవం, 14 శుక్రవారం రోజున ప్రభ బండ్లు తిరుగుట (జాతర), 18 మంగళవారం రోజున రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ తెలిపింది. దాతల సహకారంతో పునాది నుండి నేడు గర్భగుడి పూర్తి చేసుకున్న సందర్భంగా పలు ప్రత్యేక కార్యక్రమాలతో ఈ జాతరను నిర్వహిస్తున్నట్లు కమిటీ తెలిపింది.కావున మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమాలకు హాజరై శ్రీ లక్ష్మీనరసింహస్వామి అనుగ్రహం పొందాలని దేవాలయం కమిటీ కోరారు.

# పోలీసు శాఖ కే ఆదర్శంగా

# సీఐ గడ్డం మల్లేష్ సేవలు..

అభినందించిన ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు..

కామారెడ్డి. ప్రజాగొంతుక. ప్రతినిధి కరుణాకర్ దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ (ఫిక్కి) ప్రత్యేక జ్యూరీ అవార్డును తెలంగాణ రాష్ట్రం నుండి అందుకున్న జీడిమెట్ల పోలీస్ స్టేషన్ లో సీఐ గా నిధులు నిర్వహిస్తున్న గడ్డం మల్లేష్ ను ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త బాలు అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ కే సిఐ మల్లేష్ సేవలు ఆదర్శంగా నిలిచాయని,క్రైమ్ ఫ్రీ ఇండియా ఛానల్ ద్వారా సైబర్ నేరాలకు గురికాకుండా అవగాహన, నూతన చట్టాలను గురించి వివరిస్తూ ఎంతో విలువైన సమాచారాన్ని సమాజానికి అందజేయడం జరిగిందని అన్నారు.మరిన్ని ఉన్నత అవార్డులు భవిష్యత్తులో ఉండాలని ఆకాంక్షించారు.

# జోన ఫౌండేషన్ సేవలు

# అభినందనీయం

అన్నదానంతో కక్షిదారుల ఆకలి తీర్చడం హర్షణీయం



ప్రజా గొంతుక న్యూస్,(మార్చి8) సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహిస్తున్న మెగా లోక్ అదాలత్ కార్యక్రమంలో జోన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కక్షిదారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి వారి సమయాన్ని ఆదా చేశారని పలువురు న్యాయమూర్తులు అన్నారు. సూర్యాపేట జిల్లా కోర్టుల భవనంలో నిర్వహిస్తున్న మెగా లోక్ అదాలత్ కార్యక్రమంలో జోన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. లోక్ అదాలత్ లో తమ కేసులను పరిష్కరించుకునేందుకు రాష్ట్రంలోని ఎక్కడెక్కడ నుంచో కక్షేదారులు వస్తుంటారని వారి సౌకర్యార్థం అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కక్షిదారులు కేసుల పరిష్కార సమయంలో భోజనం కోసం వెళ్లి సమయాన్ని వృధా చేసుకోకుండా కోర్టుల ల భవనంలోనే భోజనాన్ని ఏర్పాటు చేసిన జోన ఫౌండేషన్ నిర్వాహకులు గండూరి ప్రవళిక ప్రకాష్ ను అభినందించారు. సమాజంలో జోన పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ శ్యాం శ్రీ, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి శ్రీవాణి, సీనియర్ సివిల్ జడ్జి ఫర్విన్ కౌసర్, జూనియర్ సివిల్ జడ్జి రజిత గోపు, అపూర్వ రవళి, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రమణ, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నూకల సుదర్శన్ రెడ్డి డప్పుకు మల్లయ్య, సత్యనారాయణ పిల్లె, నాయిని రామ్ మనోహర్ రావు, ఎమ్మార్పీఎస్ నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు, యాతాకుల రాజయ్య ఎర్ర వీరస్వామి చింత వినయ్ బాబు, బొడ్డు విజయ్, వల్దాస్ జానీ (జే) తదితరులు పాల్గొన్నారు.

## సదరం సర్టిఫికెట్ స్థానం లో

# యు డి ఐడి కార్డు జారిచేయాలి



కామారెడ్డి జిల్లా ప్రజాగొంతుక ప్రతినిధి. కరుణాకర్.ప్రతి దివ్యాంగులకు యూడిఐడి (%ఖణ×ణ%) నెంబర్ జనరెట్ చేయాలని పంచాయతీరాజ్ కార్యదర్శి దివ్య దేవరాజన్ జిల్లా కలెక్టర్లకు ఆదేశించారు. ఇవాళ జిల్లా కలెక్టర్లతో దివ్యదేవరాజన్ (%ణఅజఝ ణవఝతీఖయిఖఅ%) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ లపై సమీక్ష నిర్వహించారు. ఆయా జిల్లా కలెక్టర్లు పాల్గొన్న ఈ సమీక్షలో దివ్య దేవరాజన్ మాట్లాడుతూ.. సదరం సర్టిఫికెట్ (%ఝుఝతీఖఎ జవతీటఱటఱఛ్వ%) ఉన్న ప్రతి దివ్యాంగులకు డిఆర్ డిఓలు యూడిఐడి జనరెట్ చేయాలన్నారు. మార్చి 1 నుంచి సదరం సర్టిఫికెట్ విధానానికి స్వస్తి పలికి వాటి స్థానంలో మీ సేవా కేంద్రాల ద్వారా నూతనంగా యూడిఐడి కార్డుల జారీ చేయాలన్నారు. యూడిఐడి కార్డుల దివ్యాంగులకు ఇతర రాష్ట్రాల్లో కూడా ఉపయోగపడుతాయని చెప్పారు. సోలార్ విద్యుత్ ప్లాంట్ల డీపీఆర్ లను తయారు చేయాలన్నారు. కాగా దివ్యాంగుల కోసం ఒక జాతీయ డేటాబేస్ ను రూపొందించడం ఈ యూడీఐడీ ప్రాజెక్టు లక్ష్యం. దీని వల్ల దేశంలోని వికలాంగుల పూర్తి వివరాలు కేంద్ర ప్రభుత్వం వద్ద ఉంటాయి. ఈ స్కీమ్ కింద వైకల్యం ఉన్న వ్యక్తులకు యూనివర్సల్ ఐడీ, వైకల్యం సర్టిఫికేట్ లను అందించడం ఈ ప్రాజెక్టు లక్ష్యం.

# ఆదివాసి కాంగ్రెస్ శిక్షణను

# సద్వినియోగం చేసుకోవాలి.

జిల్లా ఆదివాసీ గిరిజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూడవత్ శివరాం నాయక్.



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో జిల్లా ఆదివాసీ గిరిజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూడవత్ శివరాం నాయక్ పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు.ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఆదివాసి కాంగ్రెస్ ట్రైనింగ్ ప్రోగ్రాం తేదీ మార్చి17,18,19 నాడు ఉదయం 9 గంటల నుండి అనంతగిరి వికారాబాద్ జిల్లాలో నిర్వహించబడునని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మీనాక్షి నటరాజన్,స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతి రెడ్డి,తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య,ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి,కె.రాజు, రాహుల్,బాల్,బెల్లయ్య నాయక్, హాజరవుతారు.కావున ఆదివాసీ కాంగ్రెస్ నాయకులు ఈ శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో

## పల్లె దావఖాన కి విద్యుత్ సౌకర్యం



వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 08 మార్చి 2025.చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేయబడిన పల్లె దావాఖాన కి విద్యుత్ సౌకర్యాన్ని కల్పించారని ,కేవలం ఒక రోజు వ్యవధిలోనే విద్యుత్ సరఫరా చేయడానికి విద్యుత్తు స్థంబాలు, వైర్ కలెక్షన్ లైన్ పనులు ప్రారంబించి విద్యుత్ సౌకర్యం కల్పించడానికి ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యే దొంతి మధవరెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు..ఈ రోజు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో పల్లె దావాఖానకి చేరుకొని పనులను పర్యవేక్షించారు..ఒక రోజు వ్యవధిలోనే విద్యుత్తు పనులను వేగవంతం చేసి పూర్తి చేసినందుకు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు..ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్ ,మాజీ ఎంపీటీసీ ఆవుల రాములు, మాజీ ఉప సర్పంచ్ మండల నర్సింహరావు, మాజీ వార్డు సభ్యులు లింగమూర్తి, పురం మల్లయ్య, గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కీసరి రమేష్, సారంగం , పున్న%శీ% నర్సయ్య, అనిల్ మరియు సంబంధిత అధికారులు, ప్రజలు పాల్గొన్నారు..



# కళ్ల ముందే

# ఎండుతున్న వరి పంట


కామారెడ్డి /సదశివనగర్. ప్రజాగొంతుక ప్రతినిధి. కరుణాకర్.కండ్ల ముందే ఎండుతున్న పంట కన్నీళ్లు పెడుతున్న రైతన్న కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం భూంపల్లి గ్రామంలో మూడున్నర ఎకరాలు వరి నాట్లు వేయగా ఉన్న బోరు లో నీరు రాకపోవడంతో పంట ఎండిపోవడంతో రైతు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఈ సందర్భంగా తన పంట చేను చూడాలని రైతు మొగ్గం రమేష్ మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు కలిసి మొరపెట్టుకున్నారు దీంతో ఆయన పంట చేను వెళ్లి పరిశీలించగా ఎండిన పొలం దర్శనమిస్తుంది భూగర్భ జలాల అడుగంటి బోరులో నీళ్లు రాకపోవడం పంట కాపాడుకోవడానికి మరో బోరు తవ్వించిన నీరు పడకపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో రైతు లబోదిబోమంటున్నాడు పెట్టుబడి ఖర్చు కౌలు పైసలు తడిసి మోపెడై అప్పుల పాలు అవుతున్నానని రైతు ఆందోళన వ్యక్తం చేశారు మూడున్నర ఎకరాలకు 80,000 కౌలు ఇచ్చి రైతు రమేష్ వ్యవసాయం చేస్తున్నారు గ్రామానికి దగ్గరలో ఉండడంతో ఇతర పంటలు పెడితే కోతుల బెడద ఉందని వరి నాటు వేశాడు వేసిన నెల రోజులకే ఉన్న బోర్ నుంచి మీరు రావడం లేదని మళ్లీ కొత్త బోర్ వేసిన నీళ్లు పడకపోవడంతో దిక్కుతోచని స్థితిలో రైతు అయోమయంలో పడ్డారు ఎలాగైనా తమను కాపాడాలని కెసిఆర్ పాలనలో ఏనాడు కరువులు చూడలేదని రైతు రమేష్ కన్నీరు మున్నీరు విలపించారు గతంలో ఇలాంటి కరువు చంద్రబాబు హయాంలో వచ్చిందని మళ్లీ ఆయన శిష్యుడు సీఎం రేవంత్ రెడ్డి కావడంతోనే మళ్లీ కరువు చూస్తున్నామన్నా రూఎలాగైనా తమను ప్రభుత్వమే ఆదుకోవాలని లేకపోతే తమకు బతకడమే కండ్ల ముందే ఎండుతున్న పంట కన్నీళ్లు పెడుతున్న రైతన్న కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం భూంపల్లి గ్రామంలో మూడున్నర ఎకరాలు వరి నాట్లు వేయగా ఉన్న బోరు లో నీరు రాకపోవడంతో పంట ఎండిపోవడంతో రైతు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఈ సందర్భంగా తన పంట చేను చూడాలని రైతు మొగ్గం రమేష్ మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు కలిసి మొరపెట్టుకున్నారు గతంలో ఇలాంటి కరువు చంద్రబాబు హయాంలో వచ్చిందని మళ్లీ ఆయన శిష్యుడు సీఎం రేవంత్ రెడ్డి కావడంతోనే మళ్లీ కరువు చూస్తున్నామన్నా రూఎలాగైనా తమను ప్రభుత్వమే ఆదుకోవాలని లేకపోతే తమకు బతకడమే కష్టం అవుతుందని కన్నీళ్లు పెడుతూ చెప్పారు రైతు రమేష్ ను మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు గ్రామ మాజీ ఉపసర్పంచ్ పసుల సాయిలు కుమ్మరి సురేష్ ఓదార్చి చారు ఎలాంటి ఆందోళన చెందవద్దని ధైర్యం చెప్పారు వచ్చేకాలం రైతులదేనని కొన్ని ఇబ్బందులను ధైర్యంగా ఎదుర్కోవాలని మాజీ జెడ్పిటిసి రైతుకు ధైర్యం చెప్పారు అవుతుందని కన్నీళ్లు పెడుతూ చెప్పారు రైతు రమేష్ ను మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు గ్రామ మాజీ ఉపసర్పంచ్ పసుల సాయిలు కుమ్మరి సురేష్ ఓదార్చి చారు ఎలాంటి ఆందోళన చెందవద్దని ధైర్యం చెప్పారు వచ్చేకాలం రైతులదేనని కొన్ని ఇబ్బందులను ధైర్యంగా ఎదుర్కోవాలని మాజీ జెడ్పిటిసి రైతుకు ధైర్యం చెప్పారు




# 30 పడకల కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ పోచంపల్లి మండల కేంద్రంలో 30 పడకల కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డివైఎఫ్ఐ సర్వేలో పాల్గొన్న యాదాద్రి భువనగిరి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ. పోచంపల్లి మండల ప్రాంతంలోని వివిధ గ్రామాలలో జనాభా పెరిగినందున జనాభాకు తగ్గట్టు ప్రజల ఆరోగ్య అవసరాల కొరకు పోచంపల్లి మండల కేంద్రంలో 30 పడకల ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఖాతాదారుల సేవా కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



ప్రజా గొంతుక న్యూస్,(మార్చి8) సూర్యాపేట:ఎస్ బిఐ ఖాతాదారుల సేవా కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎఫ్ ఐ మేనేజర్ మూర్తి, కుడ కుడ ఎస్ బి ఐ బ్రాంచ్ మేనేజర్ గాదె సురేందర్, బిజినెస్ కరస్పాండెంట్ గంగరాజు అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుడ కుడ రోడ్ లో శనివారం పంతంగి రోజా, సాలయ్య ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎస్ బి ఐ ఖాతాదారుల వినియోగదారుల సేవ కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. నూతన కస్టమర్ సర్వీస్ పాయింట్ పాయింట్ ద్వారా ప్రజలు తమ అవసరాల నిమిత్తం బ్యాంకుకు వెళ్లకుండా బ్యాంకు వినియోగదారులకు ఉపయోగపడుతుందని అన్నారు. 20,000 లోపు డిపాజిట్ విత్ డ్రా, అకౌంట్ ఓపెనింగ్ సోషల్ సెక్యూరిటీ స్కీమ్స్ సీఎస్ పి నందు, మరెన్నో సర్వీసెస్ సర్వీసులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో పంతంగి రోజా సాలయ్య, చల్లమల్ల నరసింహా, సింగు సైదులు, లక్ష్మణరావు వివికె లు సంధ్య, చిట్టెమ్మ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# దూళికట్ట లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామపంచాయతీ లో గ్రామసభ నిర్వహించారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామం కార్యదర్శి ఆరేపల్లి పున్నమయ్య అంగన్వాడి టీచర్స్, హెల్త్ వర్కర్స్ మహిళా ల ను సన్మానించారు, మహిళల అభ్యున్నత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కావేరి , అంగన్వాడి టీచర్స్ మహిళా సంఘాలు , మహిళలు పాల్గొన్నారు

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ మార్చ్ 8మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం కొమిరెడ్డిపల్లి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా తెలంగాణ సర్వీస్ వర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం తెలంగాణ సర్వీస్ వర్కర్ రాష్ట్ర మహిళా కార్యదర్శి బి జ్యోతి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ సర్వీస్ వర్కర్స్ కేశమ్మ మొగులమ్మ అంజమ్మ రమాదేవి ఈశ్వరమ్మ నర్సమ్మ రాములమ్మ వెంకటమ్మ శేషమ్మ యాదమ్మ మరియు ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు

# మహిళా శక్తికి వందనం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ మునుగోడు మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని మహిళా సోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలే నేటి సమాజానికి శక్తి,అభివృద్ధికి వెన్నెముక.ఒక్క మహిళ పురోగమిస్తే, ఒక కుటుంబం ఎదుగుతుంది, ఒక సమాజం అభివృద్ధి చెందుతుంది. మహిళల భాగస్వామ్యం లేకుండా సమాజ పురోగతి అసాధ్యం.మహిళల హక్కుల పరిరక్షణ,సమానత్వం,సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని పేర్కొన్నారు.కెసీఆర్ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ కల్యాణలక్ష్మి, షీ టీమ్స్,మిషన్ భగీరథ,ఆత్మనిర్భర్ సహాయ పథకాలు,దీపం ఆసరా పెన్షన్ తదితర పథకాలను విజయవంతంగా అమలు చేస్తూ,మహిళల సంక్షేమాన్ని మెరుగుపరిచే దిశగా ముందుకు సాగిందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మునుగోడు నియోజకవర్గ మహిళలకు పలు అభివృద్ధి, ఉపాధి అవకాశాలను అందించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో మహిళలు మరింత ముందుకు రావాలి.వారి సత్తా చాటుతూ కొత్త శిఖరాలను అధిరోహించాలి అంటూ అభిలషించారు.నేడు మహిళలు ఆకాశాన్ని దాటి రాకెట్ ప్రయాణిస్తున్నారు, దేశ పరిపాలనా వ్యవస్థను ముందుండి నడిపిస్తున్నారు, తమ ప్రతిభతో అన్ని రంగాల్లో విజయం సాధిస్తున్నారు. మనందరం కలిసి మహిళా సాధికారత కోసం మద్దతుగా నిలబడాలి అని ఆయన పేర్కొన్నారు.




## సుల్తానాపూర్ లో ఉచిత ఆరోగ్య శిబిరం

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి మంగళ శాసనములతో మహిళా ఆరోగ్య వికాస్ కేంద్రం సమ స్వయకర్త శ్రీమతి మాధవి రవీంద్ర బృందం ఆధ్వర్యంలో ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ గ్రామంలో కరీంనగర్ సౌజన్యంతో మహిళా ఆరోగ్య శిబిరం నిర్వహించారు, శ్రీమతి మాధవి రవీంద్ర బృందం ఆధ్వర్యంలో వందమందికి పైగా మహిళలకు వి ఐ ఎ పరీక్షలు మరియు జనరల్ వైద్య సేవలు అందించారు,ఉచిత వైద్య శిబిరంలో సివిఎం హాస్పిటల్ కరీంనగర్ డాక్టర్ సునీత శ్రీధర్ హాస్పిటల్స్ సిబ్బంది మహిళలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ శిబిరంలో కరీంనగర్ వి టి 108 వావిలాలపల్లి శాఖ , అశోక్ రావు రవీందర్రావు పద్మజ, ఆరోగ్య వికాస్ కార్యకర్తలు మహిళ కార్యకర్తలు వైద్య సేవలు అందించారు ఉచిత శిబిరం జిల్లా వికాసతరంగిని అధ్యక్షుడు గౌతమ్ రావు జిల్లా కార్యదర్శి యాద కిషన్ , వెంకటేశం , ఈ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్పూర్ మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు , మాలతి దేవేందర్ రావు, కార్యకర్తలు కు డాక్టర్లు కు భోజనాలు ఏర్పాటు చేశారు.




# మానవ సమాజంలో మహిళల పాత్ర కీలకం

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్

### శామీర్ పేట గ్రామంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవవేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని శామీర్ పేట గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ పాల్గొని మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో మానవాళి అభివృద్ధి చెందాలన్నా,మానవ సమాజాన్ని, దేశాన్ని ఇంటిని చక్కదిద్దే బాధ్యత మహిళలపైనే ఉంది,భావితరాలకు మహిళలే స్ఫూర్తి,మహిళ లేంది ఈ సమాజమే లేదు అని అన్నారు.అనంతరం మహిళలతో కలిసి గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలను నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి స్వప్న,గ్రామ ప్రజలు, మహిళా సంఘాల నాయకులు అఫ్జల్ బీ,వహీదా,లావణ్య,కరుణ , అంగన్ వాడి సిబ్బంది,మహిళలు వినోద,స్వరూప,జ్యోతి, భాగ్య,ఇందిరా,రాధిక, సరిత,కవిత,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కౌసల్య,లక్ష్మి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్రవెల్లి ఆనందం,బాల్నే సుధాకర్ , కంసాని భాస్కర్ రెడ్డి,సాదం మధుసూదన్,తాండ్ర ప్రవీణ్, తోగారు పృథ్వీ రాజ్,యూత్ కాంగ్రెస్ జనగామ మండల అధ్యక్షులు ప్రకాష్ యాదవ్,యూత్ కాంగ్రెస్ నాయకులు జిల్లెల రాజశేఖర్,గద్ద నవీన్,రాజు,శివ,కిషన్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా కాటం బాలచందర్ జయంతి వేడుకలు

ప్రజాగొంతుక న్యూస్/సిద్దిపేట జిల్లా చేర్యాల:చేర్యాల మండల కేంద్రంలో స్థానిక మారుతి నగర్ లో అంగన్వాడి కేంద్రం -11 ను అద్దెకు ఇచ్చిన ఇంటి యజమాని కీర్తిశేషులు కాటం బాలచందర్ టీజీ ఎస్పీడీసీఎల్ జయంతి ( జన్మదిన వేడుక) అంగన్వాడీ టీచర్ తాటిపాముల కృష్ణవేణి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు అంగన్వాడి పిల్లల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ జయంతి వేడుక సందర్భంగా అంగన్వాడీ కేంద్రానికి ఫోల్డింగ్ టేబుల్ మరియు10 స్టీల్ వాటర్ బాటిల్స్ పిల్లలకు డొనేట్ చేశారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ కృష్ణవేణి మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ గా 15 సంవత్సరాల సర్వీసులో ఈ ఇంటిలోనే 11 సంవత్సరాలుగా కొనసాగుతున్నామని కాటం బాలచందర్ అనే వ్యక్తి గుణము చాలా అరుదుగా కనిపిస్తుందని,తను ఉన్నప్పుడు కూడా నలుగురికి సహాయం చేసే గుణం ఉండేదని అందర్నీ కలుపుకుపోయి మాట్లాడేవారని గత స్మృతులు గుర్తు చేసుకోవడం జరిగింది.వారి కుటుంబ సభ్యులకు అంగన్వాడీ కేంద్రం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.భార్య బాల లక్ష్మి,కూతురు మౌనిక,కుమారులు సాయికుమార్,రోహిత్ కుమార్, అంగన్వాడీ కేంద్రంలో తండ్రి జ్ఞాపకార్థంగా పిల్లల మధ్యలో కేక్ కట్ చేసి పిల్లలకు స్వీట్స్ పండ్లు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని,వారి పేరు మీదుగా బాటిల్స్ టేబుల్ డొనేట్ చేయడం కూడా చాలా సంతోషం గా ఉందని వారు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాట%శ్% మోహన్,రాజు,మనీషా, కరుణ,కళ,శృతి,హెల్పర్ రాజమణి పాల్గొన్నారు.





## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

ప్రజా గొంతుక న్యూస్మహబూబ్ నగర్ మార్చ్ 8కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని టి డబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బండి విజయ్ కుమార్ లు అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో జి డబ్ల్యూ జిల్లా కమిటీ అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్ కార్యదర్శి గోపాల్ ఆధ్వర్యంలో సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైనా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో మీడియాకు గడ్డుకాలం ఏర్పడిందన్నారు. మన ఫెడరేషన్ సంఘం ఒక్కటే జర్నలిస్టుల సమస్యలు తీర్చడంలో ముందుందని గుర్తు చేశారు. ఇండ్ల స్థలాలు గాని హెల్త్ కార్డులు గాని అర్హులైన ప్రతి జర్నలిస్ట్ కు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు అందరు బిపిఎల్ క్రింద నే వస్తారన్నారు. జర్నలిస్ట్ లకు బిపిఎల్ కోటా లో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇండ్ల స్థలాల పట్టాలు జర్నలిస్టుల కోటా కింద ఇవ్వాలని కోరారు. అదేవిధంగా రైల్వే పాసులు పునరుద్ధరించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్ట్ లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. జర్నలిస్టులకు రోజు రోజు గౌరవం లేకుండా పోతుందన్నారు . ప్రభుత్వాలు ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు .ఇతర రాష్ట్రాల తరహాలో జర్నలిస్టులకు రిటైర్మెంట్ పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేరళ,కర్ణాటక తమిళనాడులో చట్టం చేసి త ద్వారా జర్నలిస్టులకి ఇండ్లు హెల్త్ కార్డులు ఇండ్లను కట్టించి ఇస్తుందని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకి అక్రిడికేషన్ కార్డులు ఇప్పించిన ఘనత టి డబ్ల్యూ జేఎఫ్ దే అన్నారు. బిజెపి ప్రభుత్వం కులాల మతాల పేరుతో రాజకీయం చేస్తుందని మండిపడ్డారు.రాష్ట్రం లో మీడియా పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ఈ విషయంపై ఉద్యమం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. జర్నలిస్టులకు రక్షణ చట్టం తేవాలని డిమాండ్ చేశారు. స్థానిక సమస్యల పైన జిల్లా ప్రత్యేక దృష్టి పెట్టి పట్టుదలతో సమస్యలను తీర్చాలని జిల్లా కమిటీని కోరారు.

## జేడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవం వేడుకలు





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జేడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమాజంలో వివిధ వృత్తులలో రాణిస్తూ కుటుంబాన్ని కూడా తీర్చిదిద్దుతున్న మహిళా మణులను ఘనంగా సన్మానించారు. మహిళను మహిళగా గుర్తించినప్పుడే నిజమైన మహిళా సాధికారికత వీరిలో భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఈవో రమాదేవి, టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి, జయ భారతి హాస్పిటల్ డాక్టర్ జయ భారతి, ఎంతోమంది అనాథలను చేరదీసి ఆశ్రయం కల్పిస్తున్న సరోజిని వృద్ధాశ్రమం వ్యవస్థాపకురాలు సరోజిని, భద్రాచలం సారపాక చుట్టుపక్కల వారికి ఎంతోమంది పిల్లలకు క్లాసికల్ మ్యూజిక్ నేర్పిస్తున్నటువంటి వెంపటి శ్యామల టీచర్ వీరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జేడి ఫౌండేషన్ కోఆర్డినేటర్ హన్సి సభ్యులు కడాలి నాగరాజు, యూసఫ్ మియా, కుమారి శర్వాణి పాల్గొన్నారు.

# ప్రపంచంలోని మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు...

## శేరిలింగంపల్లి మాజీ శాసన సభ్యులు భిక్షపతి యాదవ్



శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 08 (ప్రజాగొంతుక): విద్య, ఉపాధి , రాజకీయ, వ్యాపార , సాంకేతిక మరియు అన్ని రంగాలలో మహిళలకు సమాన హక్కులను కల్పిస్తూ వారికి అండగా నిలవాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంటెస్టెడ్ ఎమ్మెల్యే ,అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లిలోని నివాసానికి విచ్చేసిన మహిళలను మాజీ శాసన సభ్యులు భిక్షపతి యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి కంటేస్టెడ్, అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ఇరువురు వారిని శాలువాతో సత్కరించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు, మహిళలు అన్ని రంగాల్లోనూ తమదైన ముద్ర వేస్తున్నారని వారి సాధికారతకు మన వంతు తోడ్పాటు అందించాలని అన్నారు, రాజకీయాలు, విజ్ఞానం, కళలు, క్రీడలు, వ్యాపారం ఇలా అన్ని రంగాల్లోనూ మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారు, అయినప్పటికీ నేటికీ మహిళలు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని లింగ వివక్ష, అసమానత్వం, హింస వంటి సమస్యలు మహిళల అభివృద్ధికి ఆటంకంగా మారుతున్నాయన్నారు, విద్య ద్వారానే మహిళలు తమ హక్కులను తెలుసుకుంటారని ,తమ కాళ్లపై తాము నిలబడగలుగుతారని, మహిళలు శక్తిమంతులైతే, దేశం శక్తివంతమవుతుందన్నారు, మహిళలందరూ తమ లక్ష్యాలను సాధించాలని, సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివాసింగ్, రాష్ట్ర మహిళా మోర్చ నాయకురాలు వరలక్ష్మి, ఉదయ లక్ష్మి, రమ, శశి, రజనీ, మహతి, హేమ, అషవారి, శ్రీ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# కైదమ్మ కుంట చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 08 (ప్రజాగొంతుక): హాఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువు సుందరీకరణలో భాగంగా %చీవఇబం ంవశ్రీవష్ మీఖ్రీశ్రీం% కంపెనీ వారి %జూ=% ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునరుజ్జీవనంలో భాగంగా సుందరీకరణ, పునరుద్ధరణ పనులను శనివారం ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , ఇరిగేషన్,రెవెన్యూ అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ కైదమ్మ కుంట చెరువులో మురుగు నీరు కలవకుండా ఇరిగేషన్ అధికారులు గతంలో యుజిడి పైప్ లైన్ చేపట్టడం జరిగిందని . ఈ పైప్ లైన్ సరిగ్గా పనులు చేపట్టక నిరుపయోగంగా దేనికి పనికి రాకుండాపోవడంతో ఔట్ లెట్ లో నీరు సక్రమంగా పోవడం లేదని ఇరిగేషన్ అధికారుల పనితీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కాలనీ వాసులు ఈ సమస్య ను గాంధీ దృష్టికి తీసుకువచ్చారు. త్వరలోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.చెరువు చుట్టుపక్కల కాలనీ వాసులు ప్రజలు చెరువును సంరక్షించడంలో ప్రతి ఒక్కరు బాధ్యత యుతంగా సామాజిక బాధ్యతో సంరక్షించుకోవలని, చెరువుల పరిరక్షణ లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని %ూాజ% చైర్మన్ గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,ప్రకాష్ గౌడ్,దేవేందర్ గౌడ్, రాంబాబు గౌడ్, హరికృష్ణ ఐటీ సంస్థ ప్రతినిధులు చైతన్య, రాము తదితరులు పాల్గొన్నారు.




# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు... పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 08 (ప్రజాగొంతుక): తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం చేపట్టిన అద్భుతమైన సంక్షేమ,సంరక్షణ,అభివృద్ధి కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా టీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిందని పీఏసీ,ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకుని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి నివాసంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మహిళలను శాలువాతో సన్మానించి, వారికి చీరలను అందచేసి, కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గాంధీ మాట్లాడుతూ ముందుగా కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డిని అభినందిస్తున్నానని,మహిళలకు చీరలను అందచేసి మహిళల కోసం ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు.అన్ని రంగాలలో ప్రావీణ్యం సాధించి ఎంచుకున్న రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, నాగరాజు, ఓ .వెంకటేష్, ఎల్లమయ్య, భవాని, నరేందర్ బల్లా, యశ్వంత్ మరియు మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్.ఏ.ల్ లో మహిళాదినోత్సవ వేడుకలు




ప్రజా గొంతుక బాలానగర్‌బాలానగర్ హెచ్.ఏ.ల్ పరిశ్రమలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హెచ్.ఏ.ల్ వెల్ఫేర్ ఫండ్ మేనేజింగ్ కమిటీ, హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి తెలంగాణా రాష్ట్ర ఇంటలిజెన్స్ ఐ. సుమతి బడుగుల ఐపీయస్, మాజీ డిప్యూటీ డైరెక్టర్ ఫర్ మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ మల్లవరపు బాలలత గారు విచ్చేశారు.ముందుగా ఆడిటోరియంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో ముందుకు వస్తున్నారని రాభోవు రోజుల్లో కూడా ఇంకా అధికంగా ముందుకు రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. బయట ఉద్యోగం చేస్తూ ఇంట్లో ఒక తల్లిగా, భార్యగా,ఒక చెల్లిగా తమ భాద్యతలు నిర్వహిస్తున్నారు అని వారు తెలిపారు.భవిష్యత్ లో హెచ్.ఏ.ల్ లో జనరల్ మేనేజర్ స్థాయి పదవి చేపట్టాలని వారు తెలిపారు. అనంతరం వివిధ సంస్కృత కార్యక్రమాలు ఆడిటోరియంలో మహిళ కార్మికులు నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఎల్ జనరల్ మేనేజర్స్ రామ్మోహన్ రావు, ప్రభుల్ మాజుందర్,చీఫ్ ఆఫ్ ప్రాజెక్ట్స్ మురళీకృష్ణ,చీఫ్ ఆఫ్ డిజైన్స్ శ్రీ నగేష్,డీజీమ్ హెచ్.ఆర్ సూర్యకుమార్ రౌత్,గుర్తింపు యూనియన్ అధ్యక్షులు కె. వేంకటాద్రి, ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ బాబు, గౌరవ అధ్యక్షులు విజయ్ ప్రసాద్,వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్, కర్కనాగరాజు, చంద్రావు నాయక్,ఉపాధ్యక్షులు జ్ఞానేశ్వర్,జయశ్రీ,నీలవేణి, భారతి, జాహ్నవి, మంజుల,సునీతా,రాంచందర్,జోగారావు,బాబీ,అనిల్ రెడ్డి, పోలేపల్లి శ్రీకాంత్, ప్రభాకర్ రెడ్డి, కూతడి కృష్ణా, ప్రేమ్, నాగార్జున, కృష్ణబాబు,ఆదిరెడ్డి, సుధీర్,జనార్దన్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.




# జీనియస్ చెస్ అకాడమిలో మహిళా దినోత్సవం వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు ప్రపంచ దేశాలతో మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడుతున్నారని జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ సీనియర్ కోచ్ అను కుమార్ అన్నారు శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కరీంనగర్ ట్యాంక్ కాలనీలో జి హెచ్ ఎస్ అకాడమీ మహిళలకు చదరంగ పోటీలు నిర్వహించే సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మహిళలు మాధవి సప్న సౌమ్య స్వాతి శ్వేత సుజిత కవిత అక్కడ మీ బాధ్యులు కుమార్ , తాటి పెల్లి సతీష్ బాబు కోతులు తదితరులు పాల్గొన్నారు




# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు

శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 08 (ప్రజాగొంతుక): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని తారానగర్ విద్యానికేతన్ మోడల్ హైస్కూల్ లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిభోయిన రామస్వామి యాదవ్,ఎంవీఆర్ గ్రూప్స్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యులు దేవారెడ్డి విజయలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి జంట సర్కిల్ల పరిధిలోని యాభై కాలనీల్లో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు.అనంతరం విజేతలకు బహుమతులను ప్రముఖ సంఘ సేవకులు మూల వేంకటేష్ గౌడ్ సౌజన్యంతో ఆచార్య విజయలక్ష్మి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ సమాజం లో అందరూ జీవితం లో నైతిక విలువలు పాటిస్తూ%ఱ% మహిళలను ఎటువంటి వేధింపులు లేకుండా గౌరవిస్తూ సమానంగా భావిస్తూ మహిళా సాధికారతకై చేయూతనియ్యాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత న్యాయమూర్తి విజయజ్యోతి, మేకల విజయలక్ష్మి ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శ్రీమతి వాణి సాంబశివరావు,అమ్మయ్య చౌదరి,జనార్ధన్, విజయలక్ష్మి, సుశీల, జివి రావు, శివరామకృష్ణ, బాలన్న తదితరులు పాల్గొన్నారు.



# ఫెర్టిలిటీ హాస్పిటల్ ను ప్రారంభించిన మంత్రి

శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 08 (ప్రజాగొంతుక): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదుబండ లో నూతనంగా ఏర్పాటు చేసిన %జశీఅఎవఱఙ% ఫెర్టిలిటీ హాస్పిటల్ ను వైద్య, ఆరోగ్య శాఖ,కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి దామోదర రాజనర్సింహ , ఎమ్మెల్యే గాంధీ , కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లు ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, వెంకటేష్ యాదవ్, హరికృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.



# నైపుణ్యత పెంపొందించేందుకే దివ్యాంగులకు విద్య

## బోధించుటకు శిక్ష కులకు శిక్షణ కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్,(మార్చి8) సూర్యాపేట:నైపుణ్యత పెంపొందించేందుకే దివ్యాంగులకు విద్య బోధించుటకు శిక్ష కులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు అపూర్వ బధిరుల పాఠశాల కరస్పాండెంట్ మదనాచారి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాసరబాద రోడ్ లోనిఅపూర్వ బదిరుల పాఠశాలలో స్పెషల్ ఎడ్యుకేషన్ లో భాగంగా ఐదు సంవత్సరాలకు ఒకసారి సి ఆర్ ఈ 100 పాయింట్లకు సాధించుట కోసమే వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రత్యేక శిక్షకులకు శనివారం శిక్షణ నిర్వహించినట్లు తెలిపారు. ఈనెల 6, 7, 8 తేదీల్లో కాంటినెంటల్ రియాబిలిటేషన్ ఎడ్యుకేషన్ శిక్షణ ముగింపులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ శిక్షణలో తాము రోజుకు ఆరు పాయింట్ల చొప్పున మూడు రోజులకు సి ఆర్ ఏ 18 పాయింట్లు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు పాల్గొన్నారు




# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:అపూర్వ బదిరుల పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అపూర్వ బదిరుల పాఠశాల కరస్పాండెంట్ మదనా చారి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా మహిళలు చైతన్యవంతులై వివక్షత లేని సమాజం కొరకు పోరాడాలని కోరారు. కార్యక్రమంలో సరిత, గీత, సమతా, భవాని, నీరజ, మంజుల, పార్వతీ, కాంతమ్మ, స్వరూప, తేజశ్రీ, పాల్గొన్నారు.

# స్త్రీలేనిది సమాజం లేదు

## స్త్రీయే సమాజానికి మూలం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :- మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా డాక్టర్స్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి డాక్టర్ అరుంధతి మాట్లాడుతూ సమాజంలో మానవ జాతికే మూలం స్త్రీ అని గుర్తు చేశారు స్త్రీ అంటే ఒక తల్లి చెల్లి తో సమానంగా గౌరవించాలని ఆమె తెలిపారు. స్త్రీలను ఇంటికి పరిమితం కాకుండా సమాజానికి గుర్తించటం చేసే బాధ్యత మన పైన ఉందని గుర్తు చేశారు స్త్రీలు అన్ని రంగాలలో రాణించాలని గుర్తు చేస్తూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ కృష్ణవేణి రాథోడ్, బానోత్ లావణ్య, స్ఫూర్తి,నికిత, సింధుజ, ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీవో) ఆధ్వర్యంలో
## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) జాతీయ చైర్మన్ అయిలినేని శ్రీనివాసరావు, రాష్ట్ర చైర్మన్ నక్క గంగారం ల ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో గల కే ఎస్ ఆర్ కాన్సెప్ట్ స్కూల్ లో మున్సిపాలిటీ మహిళా పారిశుధ్య కార్మికులు, ప్రభుత్వ ఆస్పత్రి మహిళా స్వీపర్ ల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని ఈ సమాజంలో ఉన్న అడ్డంకులను అధిగమించి మరింత ముందుకు వెళ్లాలని మహిళలకు సూచించినారు. గ్రామాల నుండి పట్టణాల వరకు మహిళా పారిశుద్ధ కార్మికులు చీపురు పట్టకపోతే పరిసర ప్రాంతాలు అద్వాన పరిస్థితిలో ఉంటాయని అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రులలో మహిళా స్లీపర్స్ లేకుంటే ఆసుపత్రి పరిసర ప్రాంతాలతో పాటు రోగుల పరిస్థితి అద్వాన్నకరంగా ఉంటుందని అటువంటి పరిసరాలను శుభ్రపరచడానికి వారు చేసే సేవ ఎంతో అమూల్యమైనదని కొనియాడారు. సమాజ శుభ్రత కోసం పనిచేస్తున్న మహిళా కార్మికులను సన్మానించుకోవడం చాలా అదృష్టంగా భావిస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నర్సంపేట పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీవో)సంస్థ వారికి సహకరించిన కేఎస్ఆర్ కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్ నరహరి రాజేందర్ రెడ్డి – స్వాతి అదే విధంగా బీసీ సంఘం నర్సంపేట మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్ లకు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు. మహిళా కన్వీనర్ బండి విజయ మాట్లాడుతూ... స్త్రీ ఒక శక్తి తన శరీరమే ఒక ఆయుధం ఎన్ని బాధలు కష్టాలు ఉన్న ముఖంపై చిన్న చిరునవ్వుతో ఇంటిని సంతోషంగా ఉండేలా చూసుకుంటుందని తన ఎదుగుదలకు ఒకరి సాకారం లేకపోయినా కారు చీకట్ల లాంటి పరిస్థితిలో ఉన్నా కూడా వెలుగును సృష్టిస్తుందని అన్నారు ఆ వెలుగు తనతో పాటు పదిమందికి ఓర్పు సహనం సాహసం పంచగలరని అన్ని రంగాలలో తాను ముందు భువి నుంచి అంతరిక్ష వరకు స్త్రీ లేని రంగాలలో నేను సైతం అని సమాజంలో ఒక గొప్ప శక్తిగా ఉన్న నా తోటి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా వైస్ చైర్మన్లు భేతి విశ్వబంధు, భూక్య భద్రునాయక్, జనరల్ సెక్రటరీ చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా సెక్రటరీ గాదెగోని బిక్షపతి గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, నర్సంపేట నియోజకవర్గ మహిళా కన్వీనర్ బండి విజయ, చెన్నారావుపేట గ్రామ మహిళా కన్వీనర్ కారుపోతుల శ్రీదేవి, దుగ్గొండి మండల సెక్రెటరీ జన్ను బాబు, నర్సంపేట పట్టణ యూత్ కార్యదర్శి గోపగాని నాగరాజు గౌడ్, ముంజ లక్ష్మి లతో పాటు మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా మహిళ దినోత్సవం వేడుకలు




ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు/జూలపల్లి జూలపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సంకెండ్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళల క్రీడా పోటీలను రఘువీర్ సింగ్ గారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ గారు మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికే కాకుండా మంచి ఆరోగ్యానికి సహకరిస్తాయని, క్రీడలలో గెలుపు, ఓటములు సహజమని, నేటి ఓటమి రేపటి గెలుపుకు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని, ఒక క్రీడలలోనే కాదు, నేటి మహిళలు ప్రతి రంగంలో ముందుండి రాణించాలని, దానికి తగ్గ పట్టుదల, కృషి తో కష్టపడి పని చేసి ముందుకు వెళ్లి, అత్యున్నత శిఖరాలను అదిరోహించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల వైద్యాధికారి సంపత్ రెడ్డి, మహిళా గ్రూపు సీఏ లు గుర్రం వసంత, బుర్ర స్వప్న, ఏఎన్ఎంలు, పెద్ద ఎత్తున మహిళా సోదరీమణులతో పాటు నాయకులు తొగరు శ్రీనివాస్, కొండపల్లి కృష్ణమూర్తి, గజ్జెల్ల సతీష్, గుర్రం స్వామి, మాడిపల్లి శేఖర్, బొజ్జ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భారత్ విభూషన్ 2025 అవార్డుకు
## “దామెర విజయ్ కుమార్ ఎంపిక”

-అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అవార్డుకు ఎంపిక చేసిన

-విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్

-నేషనల్ చైర్మన్ అండ్ ఫౌండర్ డాక్టర్ విఆర్ శ్రీనివాస రాజు



ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(నవీన్):అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం 09 -03 -2025 రోజున రవీంద్ర భారతిలో భారత్ విభూషణ్ 2025 అవార్డు అందుకుంటున్న ప్రజా కళాకారుడు పాటల పెద్దన్న దామెర విజయ్ కుమార్ అలియాస్ కృష్ణ విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్ నేషనల్ చైర్మన్ అండ్ ఫౌండర్ డాక్టర్ విఆర్ శ్రీనివాస రాజు దామెర విజయ్ కుమార్ అలియాస్ కృష్ణ ను ఈ పురస్కారానికి ఎంపిక చేయడం జరిగింది. నేడు రాష్ట్ర రాజధాని రవీంద్రభారతి లో ఈ అవార్డు తనకు ఇస్తున్నందుకు దామెర విజయ్ కుమార్ అలియాస్ కృష్ణ వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు. ఉల్లిగడ్డ దామెర లో రెక్కాడితే గాని డొక్కాడని సామాన్య దళిత కుటుంబానికి చెందిన దామెర ఆగయ్య– కమలమ్మ దంపతుల కడుపు పంటగా జన్మించడం జరిగింది. కడు పేదరికంలో కూడా పట్టుదలతో చదువులు కొనసాగిస్తూ.. సమయం దొరికినప్పుడల్లా కూలీ పనులు చేసుకుంటూ డిగ్రీ కంప్లీట్ చేయడం జరిగింది. ఈ క్రమంలోనే చిన్నతనం నుండే కలలపై మక్కువతో గ్రామస్థాయిలో పాటలు నాటికలు కళారూపాలు ప్రదర్శించి అంచలంచలుగా మండల జిల్లా రాష్ట్ర స్థాయిలలో సామాజిక, పౌరాణిక, యక్షగాన, కోలాటం, భజన, నాటక రంగాలలో ప్రావీణ్యం సంపాదించుకొని ఎంతోమంది కళాకారులకు శిక్షణనిస్తూ.. అనేక రకాల శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసి ఎంతో మంది కళాకారులను తయారు చేయడం జరిగింది. చిన్నతనం నుండే దోపిడీ పీడనలకు గురి అయ్యి అనేక అవమానాలను భరించి కమ్యూనిస్టు భావజాలంతో ఉద్యమాల వైపు అడుగులు వేసి అదే కొనసాగింపుగా అనేక రకాల నిర్బంధాలను ఎదుర్కొని సొంత ఊరును వదిలి ఏనుమాముల గ్రామం ఎస్సార్ నగర్ లో ప్రస్తుతం నివసిస్తున్నారు. ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో సాధారణ హమాలీగా ఒకవైపు జీవనం కొనసాగిస్తూనే గత 30 సంవత్సరాలుగా తెలంగాణ ప్రజానాట్యమండలిలో కొనసాగుతూ.. ప్రస్తుతం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. తెలంగాణ మలిదశ మరియు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో గోసి, గొంగడి వేసుకొని కాలికి గజ్జ కట్టి డప్పు సంకనేసుకుని రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రదర్శనలిస్తూ.. తెలంగాణ సమాజాన్ని మేల్కొల్పుతూ భూమికి (ప్రకృతి) కి మాకు (కళాకారులకు) ఒకటేసారి తెల్లవారేది ఒకటేసారి పొద్దుగూకేది అన్నట్టుగా నిద్రను మరిచి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగింది. ఇవే కాకుండా అనేక రకాల సామాజిక రుగ్మతలను అనేక కళా రూపాల ద్వారా ప్రజలకు వివరించి చైతన్య పరచడం జరిగింది. ప్రస్తుతం అందుకోబోతున్న ఈ అవార్డు తనను కన్న తల్లి మరియు ప్రపంచంలోని అందరు తల్లులు అక్క చెల్లెల్లు మరియు మహిళలందరికీ అంకితం చేస్తున్నాన్నాని అన్నారు.

## మహిళల దినోత్సవం శుభాకాంక్షలు..
## కుమ్మెర వంశీకృష్ణరెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్ బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం మండల్ యువ నాయకులు.... కుమ్మెర వంశీకృష్ణారెడ్డి మాట్లాడుతూ......మహిళలు కుటుంబాల్లోనే కాదు, సమాజ నిర్మాణంలోనూ కీలకమైన శక్తి. “స్త్రీ లేకుండా సృష్టి లేదు”. మహిళల హక్కులు, సాధించిన విజయాలు, ఎదుర్కొన్న సవాళ్లు, భవిష్యత్తు దిశగా తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించే రోజు నేడు.. 1975లో ఐక్యరాజ్యసమితి అధికారికంగా మహిళా దినోత్సవాన్ని గుర్తించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా %–ఒక్క రోజు కాదు, ప్రతి రోజూ మహిళా శక్తిని గౌరవించాలి!”స్త్రీలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యార్థినులు ఇష్టంతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని అన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చాలా గొప్ప పనిచేశారని, భారత రాజ్యాంగంలో మహిళలకు సమాన హక్కులు కల్పించారని అన్నారు.మహిళలందరూ పురుషులతో పోటీ పడుతూ అన్నిరంగాలలో ముందుకు వంశీకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు...





## ఎంజీఎం ఆసుపత్రిలో క్షతగాత్రులను ,మెరుగైన వైద్యం అందించాలని
## వైద్యులను ఆదేశించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం కోనాపురం శివారులో గురువారం రోజున ప్రమాదవశాత్తు చెన్నారావుపేట మండలం జీడిగడ్డ తండాకు చెందిన కూలీలతో వెళ్తున్న ట్రక్కు బోల్తాపడి ఒకరు మృతిచెందాగా ఇద్దరి పరిస్థితి విషమం,పలువురికి గాయాలు జరిగాయి.సంఘటన జరిగిన రోజు హైదరాబాద్ లో ఉన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఫోన్లో డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. నేడు ఎంజీఎం ఆస్పత్రికి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించి మరింత మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు. లిఎమ్మెల్యే వెంట ఆర్ ఎం ఓ శ్రీనివాస్, కేఎంసి ఆఫీస్ సూపరింటెండెంట్ ప్రమోద్ కుమార్, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.లిఅనంతరం చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లిలో ప్రమాదవశాత్తూ తాటి చెట్టుపై నుండి పడి తీవ్రంగా గాయపడిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండ నరేందర్ ను లలిత హాస్పిటల్ లో పరామర్శించారు

## ప్రజాసేవలో లయన్స్ క్లబ్...

ఐదు లక్షల 50 వేల వైకుంఠ రథం ని బచ్చన్నపేట మండలానికి అందజేసిన లయన్స్ క్లబ్..




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంమండలంలో పలు సేవా కార్యక్రమాల్లో ముందు ఉండే లయన్స్ క్లబ్ సభ్యులు మరో సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.జనగామ జిల్లా బచ్చన్నపేట మండలనికి లయన్స్ క్లబ్ బచ్చన్నపేట వారు ఉచిత వైకుంఠ రథాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉచిత వైకుంఠ రథాన్ని మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా గవర్నర్ ఇందూరు వెంకటరెడ్డి సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%ొ% మండలానికి వైకుంఠ రథం



అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. మనిషి బతికున్నన్నీ రోజుల కంటే చనిపోయినప్పుడు చివరి మజిలీ కార్యక్రమాలకు సహాయపడాలనుకుని ఐదు లక్షల 50 వేల రూపాయలతో వైకుంఠ రథాన్ని మండల ప్రజలకు అందజేశానన్నారు. మండలంలో ఏ గ్రామంలో అయినా ఎవరైనా మరణిస్తే వారి అంత్యక్రియల నిర్వాణ కోసం ఈ వైకుంఠ రథం ఉపయోగపడుతుందన్నారు. కావున మండలంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గతంలో బాడీ రిఫ్రిజిర్లు కూడా మండలానికి నాలుగు అందజేయడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, జిల్లా గవర్నర్ ,ఇందూర్ వెంకటరెడ్డి, మాజీ జిల్లా గవర్నర్ కన్న పరశురాములు, రీజనల్ చైర్మన్ సిహెచ్ రవీందర్ రెడ్డి, జోన్ చైర్మన్ పి జయ హరి, లయన్స్ చల్ల శ్రీనివాసరెడ్డి, ఈదులకంటి ప్రతాపరెడ్డి, మల్లయ్య సార్, జిల్లా రాజేశ్వర్,పులిగిల్ల పూర్ణచందర్,కొండి వెంకటరెడ్డి, మల్లవరం వెంకటేశ్వర్ రెడ్డి,మూసిని రాజు, తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళా సంక్షేమానికి పెద్దపీట....

## మండల మహిళా అధ్యక్షురాలుకు సన్మానం....



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళా సంక్షేమ లక్ష్యంగా అనేక పథకాల ప్రవేశపెట్టడం జరిగిందని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు అమ్రాజ్ భాగ్యలక్ష్మిని శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సర కాలంలో ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు వివరిస్తూ మహిళలకు ఉచిత బస్సు , 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రెండు లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ, మార్చి 31 లోపు అర్హులందరికీ రైతు భరోసా కార్యక్రమం , ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు 55 వేల ఉద్యోగాలు భర్తీ, ఈ నెలాఖరులోగా రేషన్ అర్హులందరికీ రేషన్ కార్డులు, త్వరలో ఇందిరమ్మ ఇండ్లు , ఇందిరమ్మ భరోసా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో మహిళలకు మహిళల సంక్షేమ లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతుందని అన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న, యువ నాయకుడు జిల్లా సందీప్, యూత్ మండల అధ్యక్షుడు ఎద్దు హరీష్, మాజీ ఎంపిటిసి ఎండి మసూద్, నజీర్ ,కరుణాకర్ ,గణపతి, తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి ఎమ్మెల్సీ ఇవ్వాలి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం మచ్చలేని నాయకుడు, కార్యకర్తలకు ధైర్యం ఇచ్చే అండదండలైన నాయకుడు, జనగామ ప్రాంత అభివృద్ధి ప్రదాత,జనగామ డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారికి ఎమ్మెల్యేల కోటా కింద ఎమ్మెల్సీ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని మీడియా ద్వారా కోరారు. గోపాల్ నగర్ గ్రామంలో ఈ సందర్భంగా బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆదేశానుసారం వారు మాట్లాడుతు జనగామ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అని అన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి ఎన్ని అడ్డంకులు ఎదురైనా, కార్యకర్తలను కాపాడుకుంటూ, జనగామ ప్రాంత అభివృద్ధికి కృషి చేసిన ఏకైక నాయకుడు అని అన్నారు. కాంగ్రెస్ వాదిగా ప్రజల కోసం, కార్యకర్తల కోసం%శా% పార్టీ బలోపేతం కోసం కృషి చేశారని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇచ్చి , మంత్రిగా నియమించాలని ఏఐసీసీ, పీసీసీ ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గోపాల్ నగర్ గ్రామ నాయకులు వల్లల సత్యనారాయణ,వద్ది ఎల్లయ్య, పస్తం పోశయ్య, చింతల కర్ణాకర్,నీల నవీన్, జంపయ్య, తదితరులు పాల్గొన్నారు



# నేడు నీళ్ల కోసం చౌరస్తాలో మహాధర్నా....

## సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రధాన చౌరస్తాలో బచ్చన్నపేట మండలంలో చెరువులు ,కుంటలు కాంగ్రెస్ ప్రభుత్వం నింపాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు వారు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి ఒక్క ఎకరం పొలం కూడా ఎండకుండా నీటిని అందించి రైతన్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని నిరూపించుకుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల లోపే ఎక్కడికక్కడ పొలాలు ఎండిపోయి రైతన్నకు భారీ నష్టం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెరువులు కుంటలు నింపడంలో నిర్లక్ష్యం వహించిందని, అందుకే సుమారు 500 మంది రైతులతో బచ్చనపేట చౌరస్తా వద్ద మహ ధర్నా కార్యక్రమం ఆదివారం చేపట్టనున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,రైతులు, రైతుల కుటుంబాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# మహిళా జర్నలిస్టుకు సన్మానం...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన మహిళా జర్నలిస్టు పోచంపల్లి రజిత కు లయన్స్ క్లబ్ బచ్చన్నపేట ఆధ్వర్యంలో సన్మానించారు అనంతరం లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ స్త్రీ అన్ని రంగాల్లో ముందుండాలని స్త్రీ లేకపోతే జననం లేదని స్త్రీ లేకపోతే గమనం లేదని స్త్రీ లేకపోతే జీవం లేదని స్త్రీ లేకపోతే సృష్టే లేదని అందుకే పురుషులకు ధీటుగా మహిళలు ప్రతి రంగంలో ముందుండాలని అన్నారు బచ్చన్నపేట మండల మహిళా జర్నలిస్టు పోచంపల్లి రజితశ్రీనువాసూ అందరికీ ఆదర్శం అన్నారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి, ముశిని రాజు,జిల్లా లయన్స్ క్లబ్ సభ్యులు జిల్లా రాజేశ్వర్,శ్రీనివాస్ రెడ్డి,పూర్ణచందర్,కనకయ్య, తిర్మల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...



# పోత్కపల్లి పోలీస్ స్టేషన్లో మహిళా దినోత్సవం

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని శనివారం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ.దీకొండ రమేష్ అద్వర్య%శీ%లో మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళ పోలీస్ సిబ్బందికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ ఐ.దీకొండ రమేష్ మాట్లాడుతూ..ప్రస్తుత రోజుల్లో మహిళలు ఏదో ఒక్క రంగంలో అని కాకుండా, విద్య, వైద్య ,పారిశ్రామిక, అంతరిక్ష ఇలా అన్ని రంగాల్లో రాణించడం హర్షనీయమని అన్నారు.అన్ని రంగాల్లోనూ మహిళలదే పోటీ అని, వారికి ఎవరు సాటి రారని కీర్తించారు. మహిళలకు ఓర్పు, సహనం ఎక్కువ, ప్రపంచానికి వెలుగు చూపేది మహిళ అని అన్నారు.పురుషులతో పోటీపడుతూ ఉద్యోగ అవకాశాల్లో, విధి నిర్వహణ లో సమానంగా మహిళలు పని చేయడం గొప్ప విషయం అని తెలిపారు. ఉన్నతంగా ఆలోచించిన మహిళ తన కుటుంబాన్ని ఉన్నత స్థాయికి చేర్చే సత్తా ఉందని ప్రత్యేకంగా పోలీస్ శాఖలో తమ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. అనంతరం మహిళా పోలీస్ సిబ్బంది ప్రవల్లిక, రజిత, భారతిమ్మ ని సన్మానిచినారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ,లు సుధాకర్, వీరస్వామి, రత్నాకర్, లక్ష్మి రాజం, హెడ్ కానిస్టేబుల్ కిషన్, కానిస్టేబుల్ శ్రీనివాస్, రాము, రాజేందర్, శివ శంకర్, రాజు, హరీష్, సతీష్ పాల్గొనారు.

# ఓదెల లో మోటార్ స్టాటరు, పైపులు ధ్వంసం...



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:ఓదెల గ్రామ శివారులోని ఊర చెరువు వద్ద పొలాలు కు సాగునీరు కొరకు రైతులు కొందరు ఏకమై 2 కరెంటు మోటర్లు ఊర చెరువు వద్ద పిటింగ్ చేసినారు శుక్రవారం రాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు మోటారు స్టాటర్ డబ్బాలు, పైపులు ధ్వంసం చేసి చెరువులో పడవేశారని పోత్కపల్లి ఎస్సై డి రమేష్ కు ఫిర్యాదు చేసినట్లు రైతులు తీర్థాల కుమార్, నాగపురి పైడి, బోడ కుంటి భూమయ్య బేరం తిరుపతి తోపాటు ఇతర రైతులు తెలిపారు ఇటువంటి సంఘటన గ్రామాలలో జరగకుండా చూడాలని ఇటువంటి అగత్యాలకు పాల్పడిన దుండగులను పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.






# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు..

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :ఓదెల మండలం హరిపురం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు , పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మహిళలకు ఘనంగా సన్మానం చేసి , అనంతరం సీట్లు పంపిణీ చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అమూల్యమైనది అని వారి శక్తి, త్యాగం, ప్రేమ, పట్టుదల మాకు స్ఫూర్తి అని కొనియాడారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా మహిళలే ముందు ఉండి పోరాడారని గుర్తు చేశారు,ప్రతి మహిళ గౌరవం, స్వేచ్ఛ, సమానత్వం పొందే సమాజం కోసం పని చేస్తాం అని అన్నారు, ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలను మహాలక్ష్మిలుగా తీర్చిదిద్దామని తెలిపారు,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు , ఎంపీ వంశీకృష్ణ నాయకత్వంలో ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు,గ్రామ ప్రజలు రైతులతో కలిసి మహిళలను ఘనంగా సన్మానించి సీట్ల పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో హరిపురం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్,నాయకులు గాజుల శివశంకర్,అసరి పెద్ద ఎర్రయ్య , గుండేటి క్రిష్టస్వామి,అటెపల్లి మధు,మల్లయ్య,తుమ్మల మల్లయ్య, సదయ్య,బేరం శీను గుండేటి రాజమ్మ , పూదరి సరోజన , కాసారపు సరోజన ,రామ , లక్ష్మి,అటెపల్లి సరమ్మ ,లక్ష్మి సరమ్మా , ఐలి మంగమ్మ పాలకుర్తి సువర్ణ ,గంధం సంధ్య మరియు తదితరులు పాల్గొన్నారు.



# స్త్రీ లేకపోతే సృష్టి లేదు...

## ప్రతి స్త్రీ ని గౌరవించాలి...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:స్త్రీ లేకపోతే సృష్టి లేదు ప్రతి స్త్రీ ని గౌరవించాలి అని అడ్మిన్ డీసీపీ సి. రాజు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కమీషనరేట్ పోలీసు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి, మహిళా అధికారులు, సిబ్బంది తో కలిసి కేక్ కట్ చేసి, మహిళా సిబ్బందికి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా అడ్మిన్ మాట్లాడుతూ..మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని, వారు ఏదైనా సాధించగలరని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు వివిధ రంగాల్లో మెరుగ్గా రాణిస్తున్నారని మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ సమాన హక్కులు ఉన్నాయని, మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని, తమ కలల సాకారం కోసం అహర్నిశలూ పాటుపడాలని సూచించారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ అని, కమీషనరేట్ పోలీసు శాఖలో పలు విభాగాల్లో మహిళ పోలీసు అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తున్నారని, పోలీసు స్టేషన్ లో రిసెప్షన్ విధులు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్, రైటర్ వంటి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, గృహ హింస మరియు వైవాహిక వివాదాలలో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు అనేక రకాల విధులను మహిళా పోలీసు అధికారులు నిర్వహిస్తున్నారని అభినందించారు. మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న సేవను పేర్కొంటూ, మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అడ్మిన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐ లు దామోదర్, సంపత్ ఆర్ ఎస్ఐ లు ప్రవీణ్, వెంకట్, వివిధ విభాగాల మహిళ కానిస్టేబుల్లు,హోం గార్డ్స్ పాల్గొన్నారు.

# శ్రీ కోట చింతల బసవేశ్వర స్వామి ఉత్సవాలు



ప్రజాగొంతుక,చౌడాపూర్: వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల పరిధిలోని మరికల్,కిష్టంపల్లి అనుబంధ గ్రామాల పరిధిలో వెలిసిన శ్రీ కోటచింతల బసవేశ్వర స్వామి జాతర మహోత్సవాలు శనివారం రోజు నుంచి ప్రారంభమయ్యాయి.మొదటి రోజు లో భాగంగా స్వామివారికి మరికల్ గ్రామ మాజీ సర్పంచ్ పాండురంగయ్య అభిషేకం చేసారు.అనంతరం భక్తులకు అన్నప్రసాదాల కార్యక్రమాన్ని నిర్వహించారు.సాయంత్రం 4 గంటల



సమయంలో ఉత్సవ మూర్తిని ఊరేగింపుతో మరికల్ గ్రామం నుండి శ్రీ కోటచింతల బసవేశ్వర స్వామి ఆలయానికి ఊరేగింపుగా భజన గీతాలతో తీసుకొని వెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు,మహిళలు,యువకులు,భజన భక్తులు తదితరులు పాల్గొన్నారు.